ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -61 పేజీలు - 08 వెల - 06/-
శుక్రవారం 13 జూన్ 2025

# పెను విషాదం

## అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

**242 మంది దుర్మరణం**



- టేకాఫ్ తర్వాత ఐదు నిమిషాలకే దుర్ఘటన
- మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- విమానంలో 61 మంది విదేశీయులు.. 169 మంది భారతీయులు..
- ఇద్దరు పైలెట్లు పది మంది కేబిన్ సిబ్బంది వి
- మాన దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..
- యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలకు ఆదేశం..
- ఆస్పత్రుల్లో బాధితులకు హెూంమంత్రి అమిత్ షా పరామర్శ

2 లో



గాంధీనగర్**జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**
మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి



## మృత్యుంజయుడు రమేష్



### గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతి చెందినట్లు ప్రకటన

ఆగస్ట్ 2016 నుంచి సెప్టెంబర్ 2021 వరకు గుజరాత్ సీఎంగా బాధ్యతలు
సంక్షేమ పథకాలతో పాలనలో తనదైన ముద్ర



# సుపరిపాలనలో మొదటి అడుగు...

**ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్న సీఎం చంద్రబాబు**



సంక్షేమ పథకాల జోరు.. అభివృద్ధి పనుల్లో వేగం: ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం
ఏపీలో కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి
'పేదల సేవలో' నుంచి 'తల్లికి వందనం' వరకు పలు పథకాలు ప్రారంభం
మెగా డీఎస్సీ, పెట్టుబడులతో ఉపాధి కల్పన దిశగా అడుగులు
ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక చేయూత
రాజధాని, పోలవరం పనులకు మళ్లీ ఊపు
67.27 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం అమలు
ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్న సీఎం చంద్రబాబు
గత ప్రభుత్వం కన్నా 24.65 లక్షల మంది విద్యార్థులకు అదనంగా లబ్ధి
పథకం కోసం రూ.10,091 కోట్లు, పాఠశాలల అభివృద్ధికి రూ.1,346 కోట్లు కేటాయింపు

2లో

## తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు

**: 36 మంది అధికారులకు కొత్త పోస్టింగ్‌లు**

హైదరాబాద్ కొత్త కలెక్టర్‌గా హరిచందన దాసరి నియామకం
పలువురు ముఖ్య కార్యదర్శులు, వివిధ జిల్లాల కలెక్టర్ల మార్పు
కీలక శాఖలకు నూతన సారథులు,
తక్షణమే బాధ్యతలు చేపట్టాలని ఆదేశం




2లో.

## కృష్ణంరాజుకు రిమాండ్

జూన్ 26 వరకు రిమాండ్ విధించిన మంగళగిరి కోర్టు
సాక్షి టీవీ లైవ్ షోలో అమరావతి మహిళలను కించపరిచే వ్యాఖ్యలు
ఇప్పటికే రిమాండ్ లో ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు



అమరావతి **జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**
రాజధాని అమరావతి మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తీవ్ర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పాత్రికేయుడు వీవీఆర్ కృష్ణంరాజుకు మంగళగిరి కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ మధ్యాహ్నం ఆయనను కోర్టులో హాజరుపరచగా,మిగతాది 2లో...

## జగన్ అంటే నమ్మకం బాబు అంటే మోసం

పుస్తకాన్ని విడుదల చేసిన వైకాపానేత సజ్జల
-ఏడాదిలో ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శ




2లో

# పెను విషాదం

గాంధీనగర్**జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**

మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలిపోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్దిసేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు- చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.





-----

## మోడీ దిగ్భ్రాంతి


గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు.



## మృత్యుంజయుడు రమేష్

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 242మందిలో ఒకే ఒక్కడు మృత్యుంజయుడిగా నిలిచాడు. 11 %ూ% సీటులో ప్రయాణిస్తున్న బ్రిటన్ కు చెందిన రమేష్ విశ్వాశ్ కుమార్(38) ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదం నుంచి బయటపడి రమేష్ నడుచుకుంటూ వస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రస్తుతం రమేష్ కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించామని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జిఎస్ మాలిక్ తెలిపారు. రమేష్ విశ్వాశ్ కుమార్ బంధువుల కోసం వెతుకుతున్నాడు. అతను ఘోర ప్రమాదం నుంచి బయటపడ్డాడు. టేకాఫ్ అయిన 30 సెకన్ల తరువాత పెద్దశబ్దం వచ్చి %ౌ% ఆతరువాత విమానం కూలిపోయిందని చెప్పాడు. ఇదంతా క్షణాల్లో జరిగిందని వివరించాడు. రమేష్ కు ఛాతీ%ౌ% పాదాలు.. కండ్లపై గాయాలయ్యాయి.

## గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతి చెందినట్లు ప్రకటన



గుజరాత్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ (68) గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో కన్నుమూశారు. ఈ విషయాన్ని అధికారులు ధృవీకరించారు. ఆయన ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా విమానం %ూ×%171, అహ్మదాబాద్ నుంచి లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయానికి బయలుదేరిన కొద్దిసేపటికే కూలిపోయింది. ప్రమాద సమయంలో రూపానీ విమానంలోని బిజినెస్ క్లాస్ సీటు 2డిలో కూర్చున్నట్లు తెలుస్తోంది.

విజయ్ రూపానీ ఆగస్టు 2016 నుంచి సెప్టెంబర్ 2021 వరకు గుజరాత్ 16వ ముఖ్యమంత్రిగా విశేష సేవలందించారు. తన ప్రశాంత స్వభావం, దృఢమైన పరిపాలనా శైలితో పేరుపొందిన ఆయన, రాష్ట్ర పారిశ్రామిక వృద్ధి, కోవిడ్ అనంతర పరిస్థితుల నుంచి కోలుకుంటున్న కీలక సమయంలో గుజరాత్‌ను సమర్థవంతంగా నడిపించారు. ఆయన పాలనలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు.

## తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు

హైదరాబాద్**జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర పరిపాలన యంత్రాంగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల ద్వారా మొత్తం 36 మంది ఐఏఎస్ అధికారులకు కొత్త పోస్టింగ్‌లు కేటాయించారు. వీరిలో పలువురు ముఖ్య కార్యదర్శులు, వివిధ శాఖల అధిపతులు, జిల్లా కలెక్టర్లు ఉన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎన్. శ్రీధర్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఆయనకు గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు. లోకేశ్ కుమార్ రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిగా, నవీన్ మిత్తల్ ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఎస్సీ అభివృద్ధిశాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధప్రకాశ్ నియమితులయ్యారు. శశాంక్ గోయల్‌ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు.హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా హరిచందన దాసరి నియమితులయ్యారు. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ స్పెషల్ సెక్రటరీ, ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ)గా రాజీవ్‌గాంధీ హనుమంతుకు బాధ్యతలు అప్పగించారు. సమాచారశాఖ కమిషన్ కార్యదర్శిగా భారతి లక్‌పతి నాయక్, ఆర్అండ్ఆర్ కమిషనర్‌గా కిల్లు శివకుమార్ నాయుడు నియమితులయ్యారు. సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఇ.నవీన్ నికోలస్‌ను ప్రభుత్వం నియమించింది.టి. వినయ్ కృష్ణారెడ్డి నిజామాబాద్ కలెక్టర్‌గా, సృజన మహిళాశిశుసంక్షేమశాఖ డైరెక్టర్‌గా (అదనపు బాధ్యతలు), ఎల్.శివశంకర్ వ్యవసాయ సహకార శాఖ సంయుక్త కార్యదర్శిగా (విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు) నియమితులయ్యారు. సిద్దిపేట కలెక్టర్‌గా కె.హైమావతి, సింగరేణి డైరెక్టర్‌గా పి.గౌతమ్, ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ డైరెక్టర్‌గా వాసం వెంకటేశ్వర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. మత్స్యశాఖ డైరెక్టర్‌గా కె.నిఖిల, పర్యాటకశాఖ మేనేజింగ్ డైరెక్టర్‌గా (ఎండీ) వల్లూరు క్రాంతి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో)గా పి.ఉదయ్ కుమార్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శిగా ప్రియాంక అల, సంగారెడ్డి కలెక్టర్‌గా పి.ప్రావిణ్య, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి, ఖమ్మం కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి, హనుమకొండ కలెక్టర్‌గా స్నేహ శబరీష్, పౌరసరఫరాలశాఖ డైరెక్టర్‌గా ముజామిల్ ఖాన్ నియమితులయ్యారు.

## కృష్ణంరాజుకు రిమాండ్

ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈ నెల 26వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కృష్ణంరాజును గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.
సాక్షి టీవీ ఛానల్‌లో ఈ నెల 6వ తేదీన ప్రసారమైన 'కేఎస్ఆర్ లైవ్ షో' అనే చర్చా కార్యక్రమంలో వీవీఆర్ కృష్ణంరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరావతి మహిళల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. అమరావతి వేశ్యల రాజధాని అన్నారు. ఆ వ్యాఖ్యలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, అత్యంత హేయంగా ఉన్నాయంటూ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు కూడా అందాయి.ఈ క్రమంలో, అమరావతి జేఏసీ దళిత నాయకురాలు కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో కృష్ణంరాజును ప్రధాన నిందితుడిగా (ఏ1) పేర్కొన్నారు. కాగా, ఇదే కేసులో రెండో నిందితుడిగా (ఏ2) ఉన్న సాక్షి టీవీ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు ఇప్పటికే అరెస్ట్ అయి రిమాండ్‌లో ఉన్న విషయం విదితమే. తాజా పరిణామంతో ఈ కేసులో ఇద్దరు పాత్రికేయులు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నట్లయింది. ఈ ఘటన మీడియా వర్గాల్లోనూ, రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## సుపరిపాలనలో మొదటి అడుగు...

రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పాలనలో గురువారంతో ఏడాది పూర్తి చేసుకుందని.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలతో రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం ప్రతిరోజూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.
గడిచిన ఏడాది కాలంలో అనేక ఆర్థిక సవాళ్లు, సమస్యలను అధిగమించి పలు కీలక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమల్లోకి తెచ్చినట్టు చంద్రబాబు వివరించారు. 'పేదల సేవలో', 'పెన్షన్లు', 'అన్న క్యాంటీన్లు', 'దీపం-2', 'తల్లికి వందనం', 'మత్స్యకార సేవలో' వంటి ఎన్నో పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చామని తెలిపారు.
యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల భర్తీకి శ్రీకారం చుట్టామని, పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ప్రైవేటు రంగంలోనూ ఉపాధి కల్పనకు పటిష్టమైన అడుగులు వేశామని చంద్రబాబు వివరించారు. రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, 55 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో పాటు పలు రైతు అనుకూల నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. ఈ నెలలోనే 'అన్నదాత సుఖీభవ' పథకం కింద అర్హులైన రైతులకు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు.
రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో కీలకమైన ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామని సీఎం తెలిపారు. గతంలో నిలిచిపోయిన రాజధాని నిర్మాణ పనులను, పోలవరం ప్రాజెక్టు పనులను తిరిగి గాడిలో పెట్టి వేగవంతం చేశామని పేర్కొన్నారు. దీంతోపాటు, రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నమైన రైల్వే జోన్‌ను సాధించామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించామని వివరించారు.ప్రజల ఆశీర్వాద బలంతో రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏడాది పాలన విజయవంతం కావడానికి సహకరించిన, పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సుపరిపాలనలో తాము వేసిన ఈ తొలి అడుగు ప్రజల్లో నమ్మకాన్ని, భరోసాను కలిగించిందని, మలి అడుగు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొంది.
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా సుపరిపాలనలో తొలి అడుగు వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నేటి నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ 'తల్లికి వందనం' పథకం ఇస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి గురువారంతో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ హామీని నెరవేరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒక కీలకమైన పథకమని పేర్కొన్నారు.
'తల్లికి వందనం' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, ఇందుకోసం మొత్తం రూ.10,091 కోట్లు ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నిధుల్లో రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి వినియోగించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోని అమ్మఒడి పథకంతో పోల్చినప్పుడు, తమ ప్రభుత్వం అందిస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకే అమ్మఒడి పథకం అందించింది. మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేస్తోంది. అంటే, గత ప్రభుత్వం కంటే 24,65,199 మంది విద్యార్థులకు అదనంగా సాయం అందిస్తున్నాం. వారు రూ.5,540 కోట్లు ఇస్తే, మేం రూ.8,745 కోట్లను నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వారికంటే రూ.3,205 కోట్లు అదనంగా కేటాయిస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.ఒకటో తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కూడా ఈ పథకం కింద పరిగణనలోకి తీసుకున్నామని, పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే వారికి కూడా నిధులు జమచేస్తామని హామీ ఇచ్చారు.

## జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం

### పుస్తకాన్ని విడుదల చేసిన వైకాపానేత సజ్జల -ఏడాదిలో ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శ

హైదరాబాద్,**జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావడంతో, వైఎస్సార్సీపీ స్పందనగా విమర్శలతో కూడిన పుస్తకాన్ని విడుదల చేసింది. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. 'జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం' అనే శీర్షికతో ఈ పుస్తకం విడుదలైంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజనీతో పాటు- పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. గత ఏడాది మూడు పార్టీల కలయికగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ, ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేకపోయారు. ప్రజల గొంతు వినకుండా, రాజ్యాంగాన్ని విరుద్ధంగా ఉపయోగించి పాలన చేస్తున్నారని ఆరోపించారు. అలాగే సజ్జల మాట్లాడుతూ.. 2019లో వైఎస్సార్సీపీ ఒంటరిగానే ఘన విజయం సాధించింది. జగన్ తొలి ఏడాది పాలనలో బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదులు వేశారు. ప్రతి రంగానికి విశ్వసనీయతను అందించారని పేర్కొన్నారు. అయితే, ఈ కూటమి ప్రభుత్వం ఐదు కోట్ల ప్రజలకు వెన్నుపోటు- పొడిచింది. చంద్రబాబు నాయుడు ఈ వెన్నుపోటు-కు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్వీర్యం చేసి, అన్ని రంగాలను ధ్వంసం చేశారని విమర్శలు గుప్పించారు. ఈ పుస్తకం ప్రజలకు నిజాలను తెలియజేయాలనే ఉద్దేశంతో విడుదల చేశామన్నారు. అందులో పేర్కొన్న అంశాలన్నీ వాస్తవ ఆధారాలపై ఆధారపడ్డాయని, ప్రజలు ఈ సమాచారాన్ని గమనించి నిశితంగా విశ్లేషించాలని వైసీపీ నేతలు కోరారు.



# మన ఆరోగ్యం కొరకే యోగా...

## జూన్ 17న 5 వేల మందితో యోగా... - కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు...





**కర్నూలు , ప్రతినిధి జూన్ 12: -(రిపబ్లిక్ న్యూస్)**

యోగ కార్యక్రమం మన ఆరోగ్య కోసమేనని దీనిని అందరూ అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు ప్రజలను కోరారు. గురువారం ఉదయం కర్నూలు పట్టణములో పర్యాటక ప్రదేశము మరియు చారిత్రాత్మక కట్టడమైన కొండారెడ్డి బురుజు దగ్గర చేపట్టిన యోగ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ మే 21 నుండి జూన్ 21 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని అందులో భాగంగా పర్యాటక ప్రదేశమైన కొండారెడ్డి బురుజు వద్ద ఈరోజు యోగ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. యోగ మన ఆరోగ్యం కోసమేనని యోగా చేయడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. యోగ కార్యక్రమాలలో పాలుపంచుకునే సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన దానికంటే ఎక్కువగా చేయగలిగామని తెలిపారు. ఈనెల 17వ తారీఖున అవుట్డోర్ స్టేడియంలో జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్మికుల తో మరియు స్థానికులతో కలిసి 5,000 మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నా మని దానిని కూడా ఈ రోజు లాగా విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... జిల్లాలో అనేక యోగ కార్యక్రమాలు ఇంతవరకు నిర్వహించుకున్నామని, ఈ నెల 21వ తారీకు న జరుగు యోగ కార్యక్రమంలో పాల్గొనే దానికి కర్నూలు జిల్లా నుండి 10 లక్షల 70 వేల మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగా పర్యాటక ప్రదేశాలైన మంత్రాలయం పుణ్యక్షేత్రం , ఓర్వకల్లు రాక్ గార్డెన్స్ , జగన్నాథ గట్టు , కొండారెడ్డి బురుజు మొదలగు ప్రదేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకుని యోగాతో పాటు టూరిజమును కూడా అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్సిసి కమాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్సిసి క్యాడెక్స్ ను యోగాలో భాగస్వాములను చేసి మమ్ములను ఉత్సాహపరిచినందుకు ధన్యవాదాలు తెలుపుతూ భారత్ మాతాకీ జై , ఆంధ్ర ప్రదేశ్ కి జై అనే నినాదాలను సభికులతో పలికించారు.

జిల్లా టూరిజం అధికారి యోగా కార్యక్రమాల ఇన్చార్జి విజయ మాట్లాడుతూ జిల్లాల్లో జరిగే ప్రతి యోగా కార్యక్రమంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఇందులో సహకరించిన అందరికీ, పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాల లో పాలు పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కార్పొరేటర్ కైప పద్మ లతారెడ్డి తెలిపారు.

మొట్టమొదట జ్యోతి ప్రజ్వలన గావించి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సీఈఓ జడ్పీ, సీఈవో సెట్కూర్, టూరిజం అధికారి, మెప్మా పీడీ తదితరులు పాల్గొన్నారు. ఆయుష్ డాక్టర్ ప్రసాద్ యోగ విన్యాసాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. జిల్లా యోగా అసోసియేషన్ చిన్నారులు అడ్వాన్స్ యోగా , ఆర్టిస్టిక్ పెయిర్ యోగా ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , సెట్కూర్ సీఈవో





వేణుగోపాల్, డిఎస్ఓ రాజా రఘువీర్, డిఎస్పి రాఘవేంద్ర ఆచారి, జిల్లా టూరిజం అధికారి విజయ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగ శివలీల, ఎన్సిసి కమాండెంట్ ప్రసాద్ , రాష్ట్ర యోగ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అవినాష్, ,జిల్లా ఆయుష్ అధికారులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ప్రసాద్, కార్పొరేటర్ లు కైప పద్మలతా రెడ్డి,నిలోఫర్, ఎన్ సిసి విద్యార్థులు, పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు.

# తల్లికి వందనంలో కోత విధించటం సిగ్గు చేటు.. ఎస్ఎఫ్ఐ

**కర్నూలు ప్రతినిధి జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్నికల సమయంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుతం నేడు పాఠశాల అభివృద్ధి పేరుతో 2 వేల రూపాలు కోతపెట్టడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు అబ్దుల్లా, రంగప్ప ఒక ప్రకటనలో మండిపడ్డారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రభుత్వం ఇచ్చే 15 వేలు విద్యార్థుల విద్యకు కొంతో గొప్ప ఉపయోగపడతాయని అదేవిధంగా ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజులు కట్టడానికి దోహదపడతాయని భావించారు. కాని ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి తల్లి అకౌంట్లో డబ్బులు పడతాయని చెప్పి ఆ సంతోషం





అరక్షణం కూడ ఉండనివ్వకుండా కుటుంబ ఆదాయం గ్రామాల్లో నెలకు రూ. 10వేలు, పట్టణాల్లో రూ. 12వేల లోపు ఉండాలని, రైస్ కార్డు ఉండాలని, ఫ్యామిలీకి 3 ఎకరాల్లోపు మాగాణి, లేదా 10 ఎకరాల్లోపు పొడి భూమి, లేదా రెండూ కలిపి 10 ఎకరాల్లోపు ఉండాలని ,ట్యాక్సీ, ట్రాక్టర్, ఆటో సహా ఎలాంటి ఫోర్ వీలర్స్ ఉండకూడదని, కరెంట్ బిల్ నెలకు 300 యూనిట్లు దాటకూడదంటూ విద్యార్థుల హాజరు కచ్చితంగా 75 శాతం హాజరు ఉండాలంటు షరతులు పెడుతూ పాఠశాల అభివృద్ధికి 2వేల రూపాయలు కోత విధించటం చిగ్గుచేటు అన్నారు. కొంతమందికైతే సాంకేతిక సమస్యలంటూ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం చదుకునే ప్రతిఒక్క విద్యార్థికి ఎలాంటి షరతులు లేకుండా తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేసి 15వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను కలుపుకొని నిరసనలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్ పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటికను ఎస్సీ లకు స్వాధీనం చేస్తున్నారు..

## కర్నూలు జిల్లా కలెక్టర్ కి విశ్వ హిందు పరిషత్ వినతి పత్రం

**కర్నూలు, ప్రతినిధి జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా మంత్రాలయ, మండలం చెట్నేహళ్లి గ్రామ ప్రజలు/హిందువులు చేసుకుంటున్న విన్నపం ఏమనగా.. మా గ్రామం దాదాపు ఏళ్ల క్రితం వెలిసింది. అప్పటినుండి మేము మా గ్రామ స్మశాన వాటికగా గ్రామ సర్వే నెంబర్లు నెంబర్లు 113 లో 3.83 ఎకరాలు మరియు 114 లో 1.02 ఎకరాలు భూమిని మా గ్రామ అవసర నిమిత్తం హిందూ స్మశానవాటికిగా వాడుకుంటున్నాం. ఈ భూమి రెవిన్యు రికార్డుల్లో ప్రభుత్వ భూమి, రస్తా మరియు సీలింగ్ భూమిగా ఉన్నది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎటువంటి ఆటంకం లేకుండా గ్రామంలో కలిసిమలిసి ఈ స్థలంలో శవ ఖనన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఈ మధ్యకాలంలో గత ప్రభుత్వం ఇదే స్థలంలో ఎస్సీ మాదిగ వారికి కొంత భూమి ఇళ్ల స్థలాలుగా/పట్టాలుగా ఇవ్వడం జరిగింది. ఇదిఅక్రమమని మేము అడ్డు చెప్పినా రాజకీయ ఒత్తిడితో ఎస్సీ మాదిగల వారికి ఇచ్చారు. ఇందులో వారు కొందరు ఇళ్ళు నిర్మించారు. ప్రస్తుతం గ్రామంలో ఎస్సీలు ఈ స్థలంలో మా శవఅంతిమ కారక్రమాలు చేసుకోవడదని అడ్డుపడుతున్నారు. మేము వారితో గొడవ పడకుండా ఇబ్బందితో కార్యక్రమాలు చేసుకుంటున్నాము. ఈ కారణంగా గ్రామంలో ఘర్షణ పరిస్థితులు నెలకొన్నాయి. మండలు రెవిన్యు అధికారులు, పోలీస్ అధికారులు కల్పించుకొంటే గాని శవఅంతిమ కార్యక్రమాలు చేసుకోవడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. ఎస్సీ మాదిగ ముసుగులో క్రిస్టియన్లు చేస్తున్న కుట్రపూరిత దౌర్జన్యం ఇది ఈ విషయంలో గౌరవ ఆదోని సబ్ కలెక్టర్ ఇరువర్గాలకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు 400 ఏళ్ల నుండి హిందువులు ఉపయోగిస్తున్న శృశానం పై రాజీ పడమని చెప్పడం న్యాయంకాదని రాజీపడేది లేదని హిందువులు సబ్ కలెక్టర్ కి తెలపడం జరిగింది .శృశానంగా వాడుకుంటున్న



స్థలంలో ఇళ్ళ పట్టాలు ఇచ్చి రెవెన్యు అధికారులే ఈ సమస్య ఘర్షణకు కారణం అయ్యారు. కొందరికి అక్రమంగా పోసిషన్ పట్టాలు కూడా మంత్రాలయం తహసిల్దార్ ఇవ్వడం జరిగింది. తమరు కల్పించుకొని శృశాన స్థలంలో ఇచ్చిన ఇళ్ళ పట్టాలు పొసిషన్ పట్టాలు రద్దు చేయాలి. ఆదోని సబ్ కలెక్టర్ మరియు మంత్రాలయం తహశీల్దార్ కుట్ర పూరితంగా భారీ ముడుపులు తీసుకొని హిందూ స్మశాన వాటికను క్రిస్టియన్స్ ఎస్సీ లకు స్వాధీనం చేస్తున్నారు. కనుక మా మీద దయవుంచి 400 సంవత్సరాల నుండి ఉన్న స్మశాన వాటికను యధావిధిగా కొనసాగించాలని గౌరవనీయులైన జిల్లా రెవిన్యు అధికారి (కలెక్టర్?) కోరడమైనది. దీనికి కారణమైన సబ్ కలెక్టర్, ఎంఆర్ఓ, రెవెన్యు అధికారుల పై చర్యలు తీసుకోవాలని ప్రస్తుత శృశానంలో శవ అంతిమ కార్యక్రమాలకు అడ్డుపడుతు హిందువులతో ఘర్షణ పడుతన్న క్రిస్టియన్లు/ ఎస్సీ మాదిగలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఇట్లు టిసి. మద్దిలేటి విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు, టి.ప్రతాప్ రెడ్డి విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర విశేషాలు సంపర్క ప్రముఖ, శివ సాయినాథ్, గుజరాతి సురేష్, సల్కాపురం బాబురావు,చెట్నేహళ్లి గ్రామ ప్రజలు కర్నూలు జిల్లా కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కి అందజేయడమైనది.

# రైతులకు కనీసం గిట్టుబాటు ధర కల్పించాలి



**ఆలూరు : ప్రతినిధి జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**

ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే బుసినే విరపాక్షి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం, వచ్చి ఏడాది కావస్తున్నా ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వలేదని అలాగే రైతులకు గిట్టుబాటు ధర,కల్పించకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రైతులకు కనీసం గిట్టుబాటు ధర కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే విరుపాక్షి కోరారు అలాగే జిల్లా ఇన్చార్జ్ మంత్రి నిమ్మల నాయుడు దృష్టికి తీసుకువెళ్లామని కానీ ప్రయోజనం లేదన్నారు రైతుల గురించి వివరించి చెప్పిన పట్టించుకోలేదని అలాగే ఎంపీ కీ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కీ చెప్పి ఎక్స్పోర్ట్, ఇప్పించాలని అడగండి అని తెలిపితే ఎంపీ కూడా పట్టించుకోలేదని రైతులను నట్టింట ముంచే విధంగా కుటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు నేను ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు నుంచి ప్రతి ఒక్క అధికారిని మిర్చి రైతుల గురించి మాట్లాడిన ఎవరు పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక విద్యుత్ చార్జీలు భారీగా పెంచి ప్రజలను అలాగే రైతులను మోసం చేసిందన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు జడ్పీటీసీలు ఎంపీటీసీలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు సర్పంచులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

**కర్నూలు ప్రతినిధి జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**




జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం 12-06-2025 న కర్నూలు న్యాయ సేవా సదన్ నందు బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్జి మాట్లడుతూ బాల కార్మిక వ్యవస్థ నిషేధ మరియు నియంత్రణ చట్టం 2016 ప్రకారం బాల బాలికల తో పని చేయించుకోవడం లేదా పనిలోకి అనుమతించడం పూర్తిగా నిషేధించడం అయినదని తెలిపారు. ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘించి బాలలతో పని చేయించుకుంటే వారికి ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మాట్లాడుతూ బాల బాలికలతో షాపులందుగాని ఫ్యాక్టరీలందు పనిచేయించుకోవడం నేరమని తెలిపారు. ఎవరికైనా బాల కార్మికులు కనిపిస్తే 1098 కి గాని లేదా లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 గాని కాల్ చేసి తెలుపవలసిందిగా ప్రజలను కోరారు. జడ్జి బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించారు . అనంతరం జిల్లా న్యాయ సేవ సదన్ నుండి కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ సాంబశివరావు, కర్నూలు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాబేగం, బాల సంరక్షణ ఎన్జీవోస్ మౌనిక, జహంగీర్ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల మాటలు నమ్మొద్దు

## -నగరపాలక ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వర్ రెడ్డి

**కర్నూలు ప్రతినిధి జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**



నగరంలో అపరిచిత వ్యక్తులు వాణిజ్య షాపుల వద్దకు వచ్చి, ఏవేవో పత్రాలు తీసుకోవాలంటూ నగదు అడిగి ఇచ్చే ఎటువంటి పత్రాలను వ్యాపారస్తులు తీసుకోరాదని నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. గత కొన్ని రోజులుగా నగరంలో కొంతమంది అపరిచిత వ్యక్తులు వ్యాపార షాపులకు ఫలానా పత్రం తప్పనిసరి అని, నగదు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల్లో సంప్రదించాలని, తొందరపడి ఎవరికీ నగదు ఇచ్చి మోసపోవద్దని ప్రజా ఆరోగ్య అధికారి కోరారు.

# కొండపై వెలసిన తిమ్మప్ప స్వామి కి పూజలు





**మంత్రాలయం జూన్13(రిపబ్లిక్ న్యూస్):-**





ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా కోసిగి మండలం కోసిగి స్థానిక కొండపై వెలసిన మహిమ గల దేవుడు శ్రీ కోసిగి తిమ్మప్ప స్వామి. కోసిగి గ్రామ ప్రజలు అందరూ మరియు నూతన దంపతులు కూడా కొండ పైకి ఎక్కి అక్కడ వెలసిన శ్రీ తిమ్మప్ప స్వామికి కొబ్బరికాయలు కొట్టి పూజలు ఆందుకుంటారు. అలాగే కొండ పైన అందరూ రకరకాలుగా మామిడి పండ్లు, గోభి, రైస్, నేరేడుపండ్లు వంటివి కొనుకొని తింటారు. అలాగే పిల్లలు సన్నటి పీపులతో కేరుంతుల కొడుతూ ఆనందంగా తిరుగుతున్నారు. సాయంత్ర%శీ% వేళ ఎద్దుల గిరుక లాగుట,యువకులు ఎద్దుల బండి చక్రాలు తగిలిచుట మరియు బరువు ఎత్తుట, అలాగే యువకులు పరుగు పందెం కూడా వంటి జరుగుతాయి. పరుగు పందెం కోసిగి సీఐ మంజునాథ్ ,ఎస్ఐ హనుమంతు రెడ్డి ఆధ్వర్యంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగింది.

# మహిళలు పరుగు పందెం



**మంత్రాలయం జూన్13(రిపబ్లిక్ న్యూస్):-**ఏరువాక పౌర్ణమి పండుగ సందర్భంగా గురువారం పెద్ద కడుబురు మండలం హులికన్వ గ్రామములో మహిళలు పరుగు పందెం పోటీలు గ్రామ సర్పంచ్ చిన్న మహాదేవ ఆధ్వర్యంలో జరిగింది. పురుషులు ఒక్కటే కాదు మహిళలు కూడా పురుషులా తో సమానం అని ఆగ్రామ మహిళలు చాటి చెప్పారు. ప్రతి సంవత్సరం పెద్ద కడుబురు మండలంలో మహిళలు పరుగు పందెం జరుగుతుంది. ఈ పరుగుపందెం లో మొదటి స్థానంలో హెబ్బుటం ఓబుళమ్మ, రెండవ స్థానం లక్ష్మి, మూడవ స్థానం వేరేశమ్మ నిలిచారు. పందెం లో గెలిచిన వారికీ సర్పంచ్, ఉప సర్పంచ్ తిమ్మప్ప,మరియు ఆ గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు.

# జర్నలిస్టుల హౌసింగ్ పై త్వరలోనే కార్యాచరణ

## జర్నలిస్ట్ పిల్లల ఫీజు రాయితిపై మీ జిల్లా కల్లెక్టర్లను కలవండి - విద్యాశాఖ మంత్రి లోకేష్.

## ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి లోక్షే ను కలసినజర్నలిస్ట్ మిత్రులు.

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ**



**ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**

జర్నలిస్టుల కు సొంత ఇంటికలను సాకారం చేసెందుకు సిద్దంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన నివాసంలో జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ అధ్యక్షులు ఎ.వి.వి.శ్రీనివాసరావు, సినియర్ జర్నలిస్ట్ వల్లభనేని సురేష్ లు ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ మీడియా సమావేశ అనంతరం వారిని కలవడం జరిగింది. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరగా ఆయన సానుకూలంగా స్పందించి తమ దృష్టిలో ఉందని త్వరలో కార్యాచరణ చేపడతామన్నారు. అనంతరం విద్యా శాఖ మంత్రి లోకేష్ ను జర్నలిస్టుల పిల్లల ఫీజు 50% మినహాయింపు పై ఆయా జిల్లా కలెక్టర్లతో మాట్లాడాలని సూచించారు. కలెక్టర్లతో మాట్లాడతనని అన్నారు. అక్కడే ఉన్న సమాచార కమీషనర్ హిమాన్ష్ శుక్ల ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడటం జరిగింది. అనంతరం జర్నలిస్ట్ మిత్రుల సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# అనంతలో వైసీపీ ఎస్టీ సెల్, గిరిజన నేతల ర్యాలీ

**తన్మయి హత్యకు నిరసనగా కదం తొక్కిన గిరిజనులు. -తన్మయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి -అత్యాచారానికి గురైన దళిత బాలికకు న్యాయం చేయాలి మహిళలు, అమ్మాయిలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలి -ర్యాలీలో పాల్గొన్న కుంభా రవిబాబు, అనంత వెంకటరామిరెడ్డి**










**అనంతపురం అర్బన్ జూన్ 12 ( రిపబ్లిక్ న్యూస్ ) :** గిరిజనులు కదం తొక్కారు. తమ బిడ్డకు జరిగిన అన్యాయం మరెవరికీ జరగకూడదంటూ నినదించారు. గిరిజన విద్యార్థిని తన్మయి హత్యకు నిరసనగా వెల్లువలా తరలివచ్చి సంఘీభావం తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంతో పాటు రామగిరి మండలంలో అత్యాచారానికి గురైన దళిత బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం వైఎస్ఆర్‌సీపీ జిల్లా ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో గిరిజన సంఘాల నేతలు, దళిత, గిరిజనులు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి హాజరై ర్యాలీగా కదిలారు. కలెక్టరేట్ వరకు ర్యాలీ కొనసాగించి అక్కడ కాసేపు బైఠాయించారు. అనంతరం తన్మయి తండ్రి లక్ష్మీపతితో కలిసి ఆర్డీఓ మలోలకు వినతిపత్రం అందజేశారు. ఘటన జరిగిన తీరు, పోలీసుల నిర్లక్ష్యాన్ని వివరించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం రామకృష్ణకాలనీలో నివాసముంటున్న తన్మయి కుటుంబ సభ్యులను కుంభా రవిబాబు, అనంత వెంకటరామిరెడ్డి, నాయకులు పరామర్శించారు. అధైర్య పడొద్దని, తామంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**తన్మయిది ప్రభుత్వ హత్యే : కుంభా రవిబాబు**

గిరిజన విద్యార్థిని తన్మయిది ప్రభుత్వ హత్యేనని ఎస్టీ కమీషన్ మాజీ చైర్మన్, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు అన్నారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత సీఎం చంద్రబాబు వహించాలన్నారు. జూన్ 3వ తేదీ తన్మయి అదృశ్యమైతే తల్లిదండ్రులు మరుసటి రోజు ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. అనుమానం ఉన్న వాళ్ళు చెప్పినా సరైన రీతిలో దర్యాప్తు జరగని కారణంగా 7వ తేదీన తన్మయి శవమై కనిపించిందన్నారు. ఫొరెన్సిక్ రిపోర్ట్‌లో 5వ తేదీన తన్మయిని చంపేసి ఉండొచ్చని ఉందని, మరి రెండ్రోజులు అమ్మాయి ఎక్కడ ఉంది.ఎవరి ఆధీనంలో ఉంది.అనే వివరాలను ఎందుకు తెలియజేయడం లేదన్నారు. రాష్ట్రంలో కూటమి పభుత్వం అధికారంలోకి వచ్చాక సగటున రోజుకు ఇద్దరు మహిళలపై అత్యాచారాలు జరుగున్నాయని చెప్పారు. ఇంతటి దుర్మార్గ పాలన ఏపీలో చరిత్రలో ఎన్నడూ లేదన్నారు. చట్టాలను, అధికారాన్ని చేతుల్లో తీసుకుని ప్రభుత్వ పెద్దలు అహంకార పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. తన్మయి కుటుంబ సభ్యులు నలుగురిపై అనుమానం వ్యక్తం చేశారని, వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. తన్మయి మృతదేహానికి రీ పోస్టుమార్టం చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబానికి న్యాయం జరగని పక్షంలో వైఎస్ఆర్‌సీపీ, ప్రజాసంఘాలు, గిరిజన సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

**హెూంమంత్రి నిస్సహాయంగా మాట్లాడతారా : అనంత**

రాష్ట్రంలో మహిళలు, బాలికలపై అత్యాచారాలు..హత్యలు జరుగుతుంటే నా వద్ద లాఠీ లేదు.. తుపాకీ లేదంటూ హెూంమంత్రి మాట్లాడుతున్న తీరు ఆక్షేపణీయమని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీలను విమర్శించడానికే ఆమెకు మంత్రి పదవి ఇచ్చారన్నారు. తన్మయి హత్య ఘటనలో సీఐని సస్పెండ్ చేసినంత మాత్రాన తమ పోరాటం ఆగదన్నారు. ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఐదు సెంట్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ వాళ్లు చెప్పిందే వేదంగా పోలీస్, రెవెన్యూ వ్యవస్థలు పని చేస్తున్నాయని మండిపడ్డారు. ఏడాది వ్యవధిలో 188 మంది మహిళలపై అత్యాచారాలు, 15 మంది మహిళల హత్యలు జరిగాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గిరిజన విద్యార్థిని హత్య, దళిత అమ్మాయిపై అత్యాచారం ఘటనలు అమానుష చర్యగా అభివర్ణించారు. తన్మయి అదృశ్యం తర్వాత అనుమానితుల పేర్లు చెప్పినా సరైన దర్యాప్తు జరగలేదన్నారు. ఇది ముమ్మాటికీ సర్కారీ హత్యేనని అన్నారు. పోస్టుమార్టం కూడా సరిగా చేయలేదని, రీపోస్టుమార్టం చేయాలని డిమాండ్ చేశారు. రామగిరి మండలంలో దళిత బాలికపై సామూహిక అత్యాచారం జరిగిందని, ఈ ఘటన జరిగిన గ్రామం తెలుగుదేశం పార్టీకి పట్టున్న ప్రాంతమన్నారు. అందుకే ఎవరూ నోరు తెరవలేని పరిస్థితి ఉందన్నారు. మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు కలిసి బాధిత బాలికతో మాట్లాడేందుకు ప్రయత్నించినా అడ్డుకుంటున్నారన్నారు.

**కలెక్టర్‌కు తీరిక లేదా : సాకే చంద్రశేఖర్**

అనంతపురం కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోనే రామకృష్ణకాలనీ ఉందని, అక్కడే తన్మయి కుటుంబం నివాసం ఉంటోందని వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా అధికారిగా బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి కలెక్టర్‌కు తీరిక లేదా? అని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులంటే చిన్నచూపా? అని అన్నారు. తన్మయి హత్య పోలీసుల నిర్లక్ష్యం కారణంగా జరిగిందని, కేవలం సీఐని సస్పెండ్ చేస్తే సరిపోదన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. వైసీపీ హయాంలో ఇలాంటి ఘటనలు జరిగితే బాధితు కుటుంబాలకు తక్షణ సాయం అందేదని గుర్తు చేశారు. యువగళం పాదయాత్రలో గిరిజన, దళితులకు న్యాయం చేస్తామని నారా లోకేష్ హామీలు ఇచ్చారని, కానీ కూటమి అధికారంలోకి వచ్చిన ఏడాదిగా అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. గతంలో 30 వేల మంది మహిళల ఆచూకీ కన్పించకుండాపోయిందని మాట్లాడిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడికి వెళ్లాడని ప్రశ్నించారు. ప్రభుత్వం తన్మయి కుటుంబాన్ని ఆదుకోవాలని, లేనిపక్షంలో దళిత, గిరిజన సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

**న్యాయం జరిగే వరకు పోరాటం : శ్రీనివాసబాబు నాయక్**

తన్మయి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసబాబు నాయక్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో దళిత, గిరిజనులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయన్నారు. మహిళా హెూంమంత్రి ఉన్నా మహిళలకు భద్రత లేదన్నారు. తక్షణం తన్మయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## పోలీస్ వ్యవస్థ తలదించుకోవాలి

**: గుండా సురేంద్ర**

బంగారు భవిష్యత్ ఉన్న గిరిజన విద్యార్థిని తన్మయి హత్యకు గురికావడం దారుణమని మాజీ ట్రైకార్ చైర్మన్ గుండా సురేంద్ర అన్నారు. ఇందులో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. పోలీస్ వ్యవస్థ తలదించుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్టీ సెల్ నాయకులు సాకే శ్రీనివాసులు, గోవిందు నాయక్, గుజ్జల శివయ్య, గుజ్జల లక్ష్మణ్‌కుమార్, సాకే రాజశేఖర్, రాజు నాయక్, మోహన్ నాయక్, గౌతంనాయక్, అశ్వర్థనాయక్, అంజనమూర్తి, సాకే రాజు, సాకే మురళి, సాకే శివశంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, జెడ్పీటీసీ సభ్యుడు పాలే జయరాం నాయక్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు గుజ్జల శివయ్య, తిక్కయ్య, మిద్దె నగేష్, గిరిజన సంఘాలు నాయకులు సాకే గోవిందు, ఆదిశేషు, సాకే చిరంజీవి, గుజ్జల నాగరాజు, వైసీపీ మహిళా నేతలు చందలేఖ, శోభాబాయి, శోభరాణి, దేవి, ఉష తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకుంటాం

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజారెడ్డి




**అనంతపురం అర్బన్, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్ ) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలనే నిర్ణయాల నుంచి పరిశ్రమను ప్రవేటీకరించకుండా కాపాడాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజారెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రం ఇటీవల గొప్పగా ప్రకటించిన రూ. 11,440 కోట్ల ప్యాకేజీ ప్లాంట్ అప్పులను తీర్చడానికే తప్ప, ఉద్యోగుల జీతాలకో, ఉత్పత్తిని పెంచడానికో కాదని రాజారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపివేస్తామని హామీ ఇచ్చి, ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చాక ఈ విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదన్నారు.విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత ఇనుప ఖనిజ గనులు లేకపోవడంతో బహిరంగ మార్కెట్ నుండి ఖనిజాన్ని అధిక ధరలకు కొనుగోలు చేయడం వల్ల పరిశ్రమ నష్టాలను చవిచూస్తోందని, నష్టాలకు కారణాలు తెలిసినా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఉద్యోగ,కార్మిక జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని రాజారెడ్డి దుయ్యబట్టారు. విశాఖ ఉక్కు యాజమాన్యం ఉద్యోగులను బలవంతంగా తొలగించడానికి సీఆర్ఎస్ (కంపల్సరీ రిటైర్‌మెంట్ స్కీమ్) ను అమలు చేయడానికి యాజమాన్యం ప్రణాళికలు రూపొందిస్తోందని, ఇది మొదట ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులతో ప్రారంభమై, తర్వాత నాన్-ఎగ్జిక్యూటివ్‌లకూ వర్తింపజేసి, విశాఖ ఉక్కు పరిశ్రమను అంచెలంచలుగా మూసివేసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందన్నారు. గతంలో వీఆర్ఎస్ (స్వచ్ఛంద పదవీ విరమణ) ద్వారా సుమారు 1,200 మందిని బయటకు పంపిన యాజమాన్యం ప్యాకేజీ వచ్చిన తర్వాత కూడా పర్మినెంట్ ఉద్యోగులు 1125 మందిని, కాంట్రాక్టు కార్మికులు 3500 మందిని తొలగించడం అన్యాయమన్నారు.వేల సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులను తొలగించే సిద్ధపడ్డ ప్రభుత్వాలు 3,500 మంది కాంట్రాక్టు కార్మికులను ఇప్పటికే తొలగించడమె కాక ఇంకా 2,000 మంది తొలగింపు జాబితాలో ఉన్నారని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ ప్రకటించడం సిగ్గుచేటన్నారు. కూటమి పాలన మొదలయ్యాక జీతాల్లో కోతలు, కార్మికుల తొలగింపులు భారీగా పెరిగాయని , ఉద్యోగులు, కార్మికులకు రూ. 450 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల తొలగింపు, ప్రైవేటీకరణ చర్యలను అపి, పరిశ్రమకు సొంత గనులు కేటాయించాలని, లేని పక్షంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యూ సి అధ్యక్షులు రాజేష్ గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.చిరంజీవి,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, రామకృష్ణ,నాయకులు వేణుగోపాల్, అక్బర్, నారాయణ, శివకృష్ణ,కృష్ణానాయక్,ద ుర్గాప్రసాద్, ప్రశాంత్,రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు గుర్తించి వాటిని తొలగించాలి

## జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం కలెక్టరేట్ జూన్ 12 ( రిపబ్లిక్ న్యూస్ )** నీటి వనరులు, ట్యాంక్ బెడ్స్ లో ఉన్న ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీటి వనరులు, ట్యాంక్ బెడ్స్ లో ఉన్న ఆక్రమణల మీద జిల్లా స్థాయి నిఘా కమిటీ (వాచ్ డాగ్ కమిటీ) సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, నీటి వనరులు , ట్యాంక్ బెడ్స్ లో ఉన్న ఆక్రమణలను గుర్తించాలన్నారు. అర్బన్ ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు టీంగా వెళ్లి పరిశీలన చేసి ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించాలని, నీరు సాఫీగా వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 21.03.2007న ఇచ్చిన జీవో 386 ప్రకారం ఇంతకుముందు ఎన్ని చెరువులు, నీటి వనరులు ఆక్రమించారు, వాటిలో ఎన్ని ఆక్రమణలు తొలగించారు, తదితర అంశాలకు సంబంధించి సమీక్ష చేశారు. ప్రతినెల ఈ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఆక్రమణలను గుర్తించి వాటి తొలగించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఇరిగేషన్ ఎస్సీ విశ్వనాథరెడ్డి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, పంచాయతీరాజ్, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

## ఎమ్మెల్యేకు సిపిఎం వినతి......



**దేవనకొండ జూన్ 12 ( రిపబ్లిక్ న్యూస్ ) :** దేవనకొండ మండలంలో సాగునీటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని మండల రైతాంగానికి సాగునీటి అంశాల పరిష్కారానికి అండగా నిలవాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీరశేఖర్, పార్టీ మండల నాయకులు యూసుఫ్ భాష, పాండురంగడు ఆలూరు శాసనసభ్యులు బి.విరుపాక్షి గారికి వినతి పత్రం అందజేశారు గురువారం దేవనకొండ మండల కేంద్రంలో ఒక కార్యక్రమ శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా సిపిఎం బృందం ఎమ్మెల్యేను కలిసి మండలంలోని సాగునీటి అంశాలపై వినతిపత్రం అందజేస్తూ సాగునీటి అంశాల పరిష్కారానికి తమ వైపు నుండి కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు ప్రధానంగా హంద్రీ నీవా నుండి మండలానికి 46 వేల ఎకరాలకు సాగు నీటి రావలసి ఉండగా పంట కాలువ నిర్మాణం లేనందున మండలంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారంగా సాగు నీరు అందడం లేదని రైతులు చాలా వ్యయ ప్రయాసాలు కోర్చి సాగు నీరు ను సమకూర్చుకుంటున్నారని పంట కాల్వల నిర్మాణం పూర్తయితే 46 వేల ఎకరాకు సాగునీరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు అదేవిధంగా గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసీ కోటకొండ మాచాపురం వరకు కాలువను తీసుకోవడం ద్వారా మరో 10 వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని 10 చెరువులకు పైగా సాగునీరు పైగా నీళ్లు మళ్లించా వచ్చని పేర్కొన్నారు తద్వారా భూగర్భ జలాలు పెరిగి మరింతగా బోరు బావుల్లో నీటి ఊట కూడా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు మండలంలో ప్రధాన సమస్యలైన పై రెండింటి సమస్యల పరిష్కారానికి శాసనసభ్యులుగా కృషి చేయాలని ఈ ప్రాంత రైతాంగానికి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ సదరూ సమస్యలపై జిల్లా సమగ్ర అభివృద్ధి సమావేశాల్లోనూ సంబంధిత అధికారులతోనూ ఇప్పటికే మాట్లాడడం జరిగిందని భవిష్యత్తులోను సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని వారు పేర్కొన్నారు పంట కాల్వల నిర్మాణం కై, గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ కై తన వంతుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# విమాన ప్రమాదంపై చంద్రబాబు షాక్

## మృతుల కుటుంబాలకు బాబు, లోకేశ్ సంతాపం

అమరావతి అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమానం ప్రమాదంతో షాక్‌కు గురైనట్లు సీఎం తెలిపారు. చనిపోయిన ప్రయాణికుల కుటు-ంబాలకు, సిబ్బంది కుటు-ంబాలకు, స్థానిక ప్రజల్లో చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా లండన్‌కు చెందిన బోయింగ్ డ్రీమ్ లైనర్ విషాదకరమైన ప్రమాదంతో దిగ్భ్రాం÷-రతికి గురైనట్లు- తెలిపారు. ఈ ఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 242 మందితో ప్రయాణిస్తున్న విమానం మేఘని నగర్ సమీపంలో బయలుదేరిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందని తెలిపారు. ఈ ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటు-ంబాలకు తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు. ఈ వినాశకరమైన సంఘటనలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. త్వరితగతిన రక్షణ, ఉపశమనం, కారణంపై సమగ్ర దర్యాప్తును చేపట్టాలని కోరారు. మృతుల

# రైతు బిడ్డ గుంటుపల్లి హరిబాబు నంద్యాల మార్కెట్ యాడ్ చైర్మన్ గా పట్టాభిషేకం..

## మన రాష్ట్రానికి వైసీపీ భూతం పట్టినట్లు ఈ మార్కెట్ యార్డ్ కు ఒక భూతం పెట్టింది..

### ఏ గ్రామ రైతులయితే ఆ గ్రామ రైతులయితే ఆయకట్టు రోడ్లు డెవలప్ మెంట్ కు ఇవ్వాలి..

### మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా ఛార్జ్ తీసుకున్నాక తక్షణమే హరిబాబు వాటిని తొలగించాలి..















**నంద్యాల.. జూన్ 12(రిపబ్లిక్ న్యూస్)**

గురువారం స్థానిక నంద్యాల మార్కెట్ యార్డ్ నందు అంగరంగ వైభవంగా పార్టీ నాయకులు, ఆత్మీయులు అయినవారు, స్నేహితులు, పార్టీ కార్యకర్తల నడుమ వైభవో పేతంగా స్థానిక మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ ఆధ్వర్యంలో గుంటుపల్లి హరిబాబు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. రంగా ప్రసాద్ వైస్ చైర్మన్గా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లతో పాటు దైవశాక్షిగా ప్రమాన స్వీకారం చేసారు.

ఈ కార్యక్రమంలో విచ్చేసిన ఎంతో మంది నాయకులు ప్రజాప్రతినిధులు మార్కెట్ యార్డు చైర్మన్గా గుంటుపల్లి హరిబాబుకి అవకాశం ఇవ్వడం పై సంతోషం వ్యక్తం చేశారు రైతుబిడ్డగా తనకు తల్లిదండ్రుల నుంచి వచ్చిన నాయకత్వ లక్షణాలు రైతులకు సేవ చేసేందుకు మంచి అవకాశం లభించిందని అదేవిధంగా గత ప్రభుత్వంలో చేసిన పొరపాట్లను, చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత గుంటుపల్లి హరిబాబు వెంటనే వాటి చర్యలు చేపట్టాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలు ప్రముఖ నాయకులు గుంటుపల్లి హరిబాబు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్గా ప్రమాన స్వీకారం చేసిన అనంతరం గుంటుపల్లి హరిబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ త్వరలోనే కమిటీతో సమావేశమై సభా ప్రసంగంలో నాయకులు మాట్లాడిన పలు అంశాల పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా తనకు మార్కెట్ చైర్మన్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు స్థానిక న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి , మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి , మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , ఏవిఆర్ ప్రసాద్ , దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ ,మహానంది దేవస్థానం మాజీ ఛైర్మన్ కంచర్ల సురేష్ రెడ్డి, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, పి.ఏ.వి.గ్రూప్స్ అదినేత పబ్బతి వేణుగోపాల్, జనసేన నంద్యాల నియోజకవర్గ సమన్వయకర్త పిడతల సుధాకర్,

కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , టిడిపి నాయకులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

### ఏ గ్రామ రైతు అయితే ఆ గ్రామ ఆయకట్టు రైతులకే రోడ్లు డెవలప్ మెంట్ కు ఇవ్వాలి.. -న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి.





ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మార్క్ఫెడ్ డైరెక్టర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ చైర్మన్గా గుంటుపల్లి హరిబాబుకు అవకాశం రావడం చాలా సంతోషకరమని హరిబాబు మంచి అదృష్ట జాతకుడు అని ఆనందం వ్యక్తం చేశారు. తామిద్దరము క్లాస్మేట్స్ అనే విషయాన్ని గుర్తు చేసుకున్నారు మంచి రైతు కుటుంబం నుంచి వచ్చినందుకు చాలా సంతోషకరమని అయితే రాష్ట్రానికి వైసీపీ అనే భూతం పట్టినట్టు ఈ మార్కెట్ యార్డుకు కూడా ఒక భూతం ముందర పట్టుకుందన్నారు ఈ విషయంపై తాను, మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పలుసార్లు ఎన్నో మీటింగ్లో ప్రస్తావించామని 2500 అద్దెకు తీసుకొని 24 రూములలో శిల్పా సహకార్ పేరుతో, శిల్పా మహిళా బ్యాంక్ పేరుతో, సమైక్య పేరుతో నడుపుతున్నారని 2500, తో 700 తో పోతున్నారని ఇదివరకే మార్కెట్ యార్డ్ కార్యదర్శిని కలిసి లెటర్ ఇచ్చానని దీనిపై చర్యలు తీసుకోమని చెప్పాను. కృష్ణారెడ్డి అనే పేరుతో స్టాంప్ పేపర్లలో ఫోర్జరీ సంతకాలు చేసి దీనిని కబ్జా కింద పెట్టుకొని సంవత్సరాలు కొద్దీ వాడుకుంటున్నారన్నారు తక్కువ రేటుకు అనుభవిస్తున్నారని దీనిపై హరిబాబు వెంటనే చార్జ్ తీసుకున్న తక్షణమే 15 నుండి 20 రోజులలోనే వెంటనే వీటిని తొలగించాలని కోరుకుంటున్నాను అని ఎందుకంటే ఇది రైతులకు సంబంధించినది కాబట్టి రైతులకు ఇవ్వండి లేదంటే ఫ్రూట్స్ అమ్ముకునే మైనార్టీ సోదరులకు ఇవ్వాలని ఒక వ్యాపారస్తులకు వాళ్లకు ఇస్తే ఇది మంచిది పద్ధతా అని ప్రశ్నించారు. ఒక "టి"అమ్ముకునే వారికి 25 వేల రూపాయల అద్దె ఉంటే ఒక పెద్ద పారిశ్రామికవేత్త, రియల్ ఎస్టేట్ బిజినెస్ మాన్ కు 2500 రూపాయలు అద్దె..ఇది ఎక్కడి న్యాయం అని ఒకసారి ఆలోచించండి ప్రజలలోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని కాబట్టి హరిబాబు దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను అన్నారు. దీనిపై ఫారూఖ్ సార్ కసరత్తు చేస్తున్నారని దీనిపై గైడెన్స్ రావాలని కొద్దిగా ఆగుదామని చెబుతున్నారు. దీనిపై చాలా తతంగం జరిగిందని, టెక్కే మార్కెట్ యార్డ్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత హరిబాబు పైన ఉందని గుర్తు చేశారు. ఎందుకంటే కొంతమంది కబ్జాదారులు ప్లాన్లు వేసి దీనిని కూడా రికార్డులు క్రియేట్ చేసి హైకోర్టుకు వెళ్లడం జరిగిందని చరిత్ర చెప్పాలంటే చాలా ఉందన్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే టెక్కే మార్కెట్ యార్డ్ ను కొట్టేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కాబట్టి ఇలాంటి వాటిని కూడా వదిలిపెట్టకూడదన్నారు కచ్చితంగా వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులు ఆయకట్టు నుండి వస్తే ఆయకట్టు రోడ్లను డెవలప్మెంట్ చేయడానికి ఎవరో కార్పొరేట్ సంస్థలకు ఇవ్వద్దని ఎక్కడెక్కడో హైదరాబాదు నుండి విజయవాడ నుండి మేము చేస్తామని వస్తే వారికి ఇవ్వద్దని ఏ గ్రామ రైతులయితే ఆ గ్రామ ఆయకట్టు రైతులకే ఇవ్వండి అని వారికి అక్కడి సాధక బాధలు తెలుసని వారు డెవలప్మెంట్ చేసుకుంటారని ఎక్కడ కాలువలు ఉన్నాయి ఎక్కడ మోరీలు ఉన్నాయి తెలుస్తాయి కాబట్టి గత 25 సంవత్సరాల నుండి మార్కెట్ యార్డు నుంచి ఆయకట్టు రోడ్లు రావడమే లేదు కాబట్టి దీనిపై దృష్టి ఉంచి మంత్రి ఎన్ఎండి ఫరూక్ సహాయకారంతో మార్పు తెచ్చి డెవలప్మెంట్ చేయాలని తాతిరెడ్డి తులసి రెడ్డి కోరారు అదేవిధంగా మార్కెట్ యార్డ్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కమిటీ డైరెక్టర్లకు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు మాట్లాడుతూ గుంటుపల్లి హరిబాబు కుటుంబం టిడిపి ఆవిర్భావం నుంచి టీడీపీ లోనే కొనసాగుతూ పార్టీ కోసం అహర్నిశలు వారు చేసిన కృషికి తగిన ఫలితం దక్కిందన్నారు . హరిబాబు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసి రైతుల సమస్యలు పరిష్కరం కొరకు ఎన్నో పోరాటాలు చేశారన్నారు , రైతు కుటుంబంలో పుట్టడంతో పాటు రైతుల ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకుని వెళ్లి వారి సమస్యలను పరిష్కరించేలా నిత్యం కృషి చేశారన్నారు. మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా తన బాధ్యత మరింత పెరిగిందని నంద్యాల ప్రాంత రైతులకు నిత్యం తోడుగా ఉండలాని ఈ సందర్భంగా వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సూచనల మేరకు మంత్రివర్యులు నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు నంద్యాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు గత ఐదేళ్లలో వైఎస్ఆర్పి పాలనలో జరగని అభివృద్ధి ఈ సంవత్సరకాలంలోనే జరిగిందన్నారు . నంద్యాలలో రోడ్లు కాలువల నిర్మాణం, మంచినీటి ట్యాంకులు లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నంద్యాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని అదే విధంగా సభకు హాజరైన ప్రతినిధుల ద్వార వచ్చిన వినతులను పరిగణలోకి తీసుకొని వాటిని పరిష్కరిస్తామని ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ వారికీ హామీనిచ్చారు.

# డిసిసి అధ్యక్షులు ఎఐసిసి సభ్యులు జెంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ అధ్యక్షతన

# నంద్యాల పార్లమెంట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**సమావేశంలో పాల్గొన్న PCC చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి AIICసెక్రెటరీ రాయల సీమ ఇంచార్జ్ గణేష్ యాదవ్, APCC చీఫ్ ప్రధాన కార్యదర్శి ముసాని శ్రీనివాస రెడ్డి, నంద్యాల జిల్లా ఇంచార్జ్ అలీఖాన్,కామాన్ ప్రభాకర్ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు**

నంద్యాల..జూన్ 12(రిపబ్లిక్ న్యూస్..)

నంద్యాల జిల్లా సమావేశం చాలా సంతోషాన్ని ఇచ్చింది– ఇక్కడ పార్టీ బలోపేతం అయ్యింది

ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే నాకు ఉత్సాహం వచ్చింది

నాయకుడు అనే వాడు ప్రజల గుండెల్లో నిలిచి పోవాలి. ప్రజల సమస్యల మీద పోరాటం చేయాలి అప్పుడే ప్రజల గుండెల్లో స్థానం దక్కుతుంది

నియోజకవర్గ కో ఆర్డినేటర్ల మీద చాలా బాధ్యత ఉంది మీరు జనాల్లోకి వెళ్ళి పోరాటాలు చేయాల్సి ఉంది ప్రతి వారం కనీసం రెండు కార్యక్రమాలు అయినా చేయాలి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రత్యామ్నయం చాటి చెప్పాలి కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది







- గ్రామీణ స్థాయి నుంచి పార్టీ బలోపేతం కావాలి
- సోషల్ మీడియా వేదికగా ప్రతి ఒక్కరు ఒక సైన్యం లా పని చేయాలి 2019 లో పార్టీ తక్కువగా నే ఉండొచ్చు కానీ ఇప్పుడు రాష్ట్రంలో ప్రత్యామ్నాయం అనే స్థాయికి చేరుకుంది
- మొన్న ఎన్నికల్లో ఓట్లు చీలకూడదని వైసీపీ మీద వ్యతిరేకంగా కూటమి కి వేశారు
- ఇప్పుడు ఆ పరిస్థితి లేదు– కాంగ్రెస్ ఓటు తిరిగి వెనక్కి రావాలి– ఒకప్పుడు కాంగ్రెస్ ఓటు బ్యాంక్ %జూ% లాగేసుకుంది– ఇప్పుడు ఆ ఓటు బ్యాంక్ వెనక్కి తెచ్చే విధంగా బరోసా కల్పించాలి
- రాష్ట్రంలో అన్ని పార్టీలు బీజేపీ పక్షాన ఉన్నవే
- ఒకరిది అక్రమ పొత్తు, మరొకరిది సక్రమ పొత్తు
- రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర కాంగ్రెస్ పోషిస్తుంది
- బీజేపీ నీ ఎదుర్కొనే దమ్ము ఒక్క కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంది– ఇప్పటి నుంచి కష్టపడితే రాబోయే ఎన్నికల్లో విజయం మనదే
- ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు షేక్ ఉష్మాన్ బాషా,ఉన్నిగొర్ల జనార్దన్ ఉపాధ్యక్షులు మరియు అడ్మిన్,కదిరి కోట రవి కిరణ్,కాటనేని రమణ స్టేట్ బీసీ సెల్,7 అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు గార్లపాటి మద్దిలేటి స్వామి,గూటం పుల్లయ్య యాదవ్,బరగొడ్ల హుసేన్ బాషా,షేక్ ఇస్మాయిల్,చాకలి పుల్లయ్య,షేక్ రజాక్ వలి, తేనె నాగరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఆర్గనైజింగ్ వడ్డే రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి,సుంకన్న గౌడ్,అసంఘటిత జిల్లా అధ్యక్షులు పఠాన్ అబీబ్ ఖాన్,జిల్లా కార్యదర్శి శివరాముడు,జిల్లా కార్యదర్శి సిక్కెం నాగరాజు,సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు సంజీవ్ కుమార్,సోషల్ మీడియా,చాకలి మధు సోషల్ మీడియా,నంద్యాల టౌన్ అధ్యక్షుడు చింతలయ్య,ప్రసాద్ సర్,అబ్దుల్ సలాం,సలీం జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర గూడూరు గ్రామంలో రేషన్ డీలర్లను నియమించండి





**పాములపాడు ,జూన్ 12 రిపబ్లిక్ న్యూస్ :** పాములపాడు మండలం ఎర్ర గూడూరు లో 2018 వ సంవత్సరంలో ఉన్న ఇద్దరు డీలర్లు సస్పెన్స్ కు గురి అయినారు , అప్పటినుండి ఎర్ర గూడూరు గ్రామంలో పక్క గ్రామం నుండి డీలర్లు వచ్చి రేషన్ పంపిణీ చేయుచున్నారు , గ్రామ ప్రజలు కొన్ని ఇబ్బందులకు గురి అవుతున్నారు ఈ విధంగా చేయడం వల్ల , కావున గ్రామంలో ఉన్న కొత్త వారికి , నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తే మెరుగైన సేవలు ప్రజలకు అందుతాయని పాములపాడు మండల తహసిల్దార్ జి. సుభద్రమ్మకు బీసీల జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి అంకన్న, అధ్యక్షుడు సయ్యద్ మహబూమరియు ఎర్రగుడూరు గ్రామ ప్రజలు వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.


## చౌడేశ్వరి ఆలయ అభివృద్ధికి 25,000 విరాళం



**బనగానపల్లె జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**

బనగానపల్లె మండలం నందవరం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి ఆలయ అభివృద్ధికి బెంగళూరు వాస్తవ్యులు మద్దన శ్రీనివాస్ భార్య పార్వతి వారి కుటుంబ సభ్యులతో కలిసి రూ.25,000 విరాళం ఆలయ డెవలప్మెంట్ చైర్మన్ పివి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆయనకు అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు ఇచ్చారు.

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బదిలీ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని బదులు చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎండీగా బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈమె స్థానంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను సంగారెడ్డి జిల్లాకు బదిలీ చేశారు.

## సంగారెడ్డిజిల్లా లో విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డిజిల్లా లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అధిక ధరకు పత్తి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్ చేశారు. పత్తి విత్తనాలు వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తున్న అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దీనిపై కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు.

# ట్రాక్టర్ ట్రాలీలతో రివర్స్ పోటీలు

## తక్కువ సమయంతో లక్ష్యాన్ని సాధించడం ఆకట్టుకున్న పోటీలు

**యాలాల 12 జూన్ (రిపబ్లిక్ న్యూస్)**
మనం ఎన్నో రకాల పోటీలను చూసి ఉంటాము. కానీ ట్రాక్టర్ ట్రాలీ తో రివర్స్ లో జరిగే పోటీలు చాలా అరుదు ఇలాంటి పోటీలను నిర్ణీత లక్ష్యాన్ని తక్కువ సమయం లో పూర్తి చేసే నిబంధనలతో నిర్వహించారు వ్యవసాయ రైతులకు రివర్స్ ట్రాక్టర్ ట్రాలీ పోటీలను ఏరువాక పౌర్ణమి లో నిర్వహించి అందరి రైతన్న మనసులను దోచుకున్నారు నిర్వాకులు.గురువారం వికారాబాద్ జిల్లా యాలాల మండలం లోని చెన్నారం గ్రామానికి చెందిన పవన్ రెడ్డి తన తండ్రి ఓ పెద్ద రైతు కృష్ణారెడ్డి ఆయన రైతుగా ఉండి చనిపోవడంతో ఆయన జ్ఞాపకార్థం ఏరువాక పండుగ సందర్భంగా రైతన్నలను ఉత్సాహ పరిచేందుకు పవన్ రెడ్డి ఈ పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు ఇందులో భాగంగా ఈసారి ఈ ట్రాక్టర్ ట్రాలీ రివర్స్ పోటీలను నిర్వహించారు ఈ పోటీలలో దాదాపు 70 ట్రాక్టర్ ట్రాలీ నురైతన్నలు నడిపించి పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ను యాలాల ఎస్. ఐ. గిరి



జెండా ఊపి ప్రారంభించాడు.ఈ సందర్భంగా నిర్వాహకులు పవన్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి రైతుగా మరణించడం అదేవిధంగా రైతులను ఉత్సాహ వచ్చేందుకు తన తండ్రి జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. రైతులు డాక్టర్ తో పంట పొలాలలో కూడా నేరుగా నాగలి దున్నడం జరుగుతుందని ఆ దిశగా ఇది ఆలోచించి ఈ పోటీలను నిర్వహించినట్లుగా తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.



మరోవైపు ట్రాలీ రివర్స్ పోటీలలో విజేతలుగా మొదటి బహుమతిని లక్ష్మీనారాయణ పూర్ గ్రామానికి చెందిన రమేష్, రెండవ బహుమతి ముకుందాపూర్ గ్రామానికి చెందిన పకీరప్ప, మూడవ బహుమతి తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కిష్టప్ప లు గెలుచుకున్నారు. దీనికి నగదు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పవన్ రెడ్డి, చెన్నారం మాజీ సర్పంచ్ శివ కుమార్, భీమ్ శెట్టి అనీల్ కుమార్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బి.ఆర్.ఎస్ .మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నారాయణ ఖేడ్ జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరుకు చెందిన ఏ.పండరి గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 45,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ బి.ఆర్.ఎస్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,సతీష్,దుర్గ గౌడ్,మార్బుల్ లడ్డు తదితరులు ఉన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా న్రారాయణ ఖేడ్ జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .ముందుగా హైదరాబాద్ బాచేపల్లి గ్రామ వాస్తవ్యులు జక్కుల యాదగిరి గారి సౌజన్యం తో శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి సహకారములచే 300000 రూపాయలతో విలువైన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది.
అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నేను కూడా ఈ పాఠశాల లోనే 5 వ తరగతి వరకు ఇక్కడే విద్యను అభ్యసించానని ఈ పాఠశాలకు నాకు ఎంతో విడదీయలేని బంధం ఉందని ఈ పాఠశాలలో నాకు ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయని ఎమ్మెల్యే గారు విద్యార్థులతో వారి జ్ఞాపకాలను గుర్తు చేశారు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని







అందుకు అనుగుణంగానే పాఠశాలలు ప్రారంభం కాకముందే విద్యార్థుల యొక్క నోటు పుస్తకాలను మరియు విద్యార్థుల యొక్క యూనిఫాం లను పాఠశాల ప్రారంభం అయిన మొదటి రోజే విద్యారులకు అందిస్తున్నాం గత బిఆర్ఎస్ అధికారం లో ఉన్న 10 సంవత్సరాలుగా పాఠశాలలు ప్రారంభం అయిన ఒక నెల అయిన సరే పాఠశాలలకు పుస్తకాలు కానీ యూనిఫాం లను కానీ అందించే వారు కాదని ఎమ్మెల్యే గారు అన్నారు
విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికఆహారాన్ని అందించాలని ఉద్దేశం తో మధ్యాహ్నం భోజనం లో మంచి ఆహారాన్ని అందిస్తున్నాం అని అలగే 10 వ తరగతి చదివే విద్యార్థులకు సాయంత్రం సమయంలో స్పెషల్ తరగతులను ప్రభుత్వం నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థులకు స్నాక్స్ లను కూడా అందివ్వడం జరుగుతుందని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి ,మండల ఎంఈఓ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాదరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నారాయణ ఖేడ్ జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హేర్ మండలం ఖానాపూర్(%ఖ%) తాజా మాజీ ఉపసర్పంచ్ మాణిక్ ప్రభు గారి కూతురి నూతన వస్త్రాదరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,నాయకులు వంశీధర్ రెడ్డి,కిషన్ రెడ్డి, నాగిరెడ్డి,మోహన్ సాగర్, బ్రహ్మం, ప్రశాంత్ సాగర్, వెంకటేశం, హనుమంత్ రెడ్డి, పండరి తదితరులు ఉన్నారు.

# అద్వానంగా మారినా భూత్కూర్ రోడ్డు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం వట్ పల్లి మండల పరిధిలోని భూత్కూర్ గ్రామం రోడ్డు చాలా ప్రమాదకరంగా మారిపోయిందని పలు వాహనదారులు చాలా సందర్భాల్లో రోడ్డు బాగాలేక ప్రమాదానికి గురైన సంఘటనలు చాలా ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు లేదా నూతనంగా మంజూరైన రోడ్డు వేపించగలరని మంత్రి దామోదర్ రాజనరసింహకి గురువారం గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# భూ భారతి అవగాహన సదస్సు (భూమి హక్కుల రికార్డు 2025)

## ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నారాయణ ఖేడ్ జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంనగల్ గిద్ద మండల పరిధిలోని దామర్ గిద్ద గ్రామం లో ఈరోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మంది రైతులు,ప్రజలు అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో ఈ సందర్భంగా భూభారతి అవగాహన చట్టం సదస్సు మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భూమి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన దరిద్రం ధరణీ పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షల మంది ప్రజలు మరియు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోర్టల్ ను తొలగించి భూభారతి చట్టాన్ని



రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదు ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు.
రాష్టం లో ప్రతి ఇళ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు .ఈ కార్యక్రమంలో



ఎమ్మెల్యే గారితో పాటు మండల అధికారులు,మరియు శ్రీకాంత్ పి.ఎ.సి.ఎస్ .చైర్మెన్, పండరీనాథ్ పాటిల్ మాజీ ఎంపీటీసీ,సచిన్ పాటిల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,అనిల్ పాటిల్ మాజీ సర్పంచ్,రహీమ్, దామర్ గిద్ద గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలి...

## ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు ఉచితంగా ఇవ్వాలి

### కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**
కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) సంగారెడ్డి జిల్లా కేంద్రంలో స్థానిక సంఘం జిల్లా కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది.ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల దోపిడి అరికట్టాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్



చేశారు.ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని అన్నారు.. నర్సరీ నుండే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు ఫీజుల రూపంలో దండుకుంటున్నాయని అన్నారు.. నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలను నడుపుతూ ఇష్టానుసారంగా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ యాజమాన్యాలు కోట్లకు పడగలేత్తున్నారని అన్నారు.. సరైన గ్రౌండ్ లేకుండా, ఇరికిరుకు గదుల్లో సరిపోను మూత్రశాలలు లేకుండా అర్హులైన టీచర్స్ లేకుండా నడుపుతున్నారు.. విద్యాధికారుల పర్యవేక్షణ ఉండడం లేదు.. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది.. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలి కానీ ఏ విద్యాసంస్థల్లోనూ అమలు కావడం లేదు.. ఒకరిద్దరికి ఫీజు కన్సీజన్ ఇస్తున్నామని చెప్పి విద్యాసంస్థల యాజమాన్యాలు తప్పించుకుంటున్నాయని అన్నారు.. విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వం నుండి అన్ని రాయితీలు పొందుతున్నాయని అన్నారు. కానీ చట్టాలను జీవోలను నిబంధనలను అమలు చేయడం లేదు అని అన్నారు. చేయకుండా పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుంది.. అధిక ఫీజుల దోపిడి పేద విద్యార్థులకు 25 శాతం ఉచితంగా సీట్లు ఇవ్వాలని విద్యాసంస్థల ముందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు..జూన్ 14,15 తేదీల్లో సంగారెడ్డిలో జరిగే సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని అన్నారు..ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ జిల్లా నాయకులు జయకుమార్ రజనీకాంత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నారాయణ ఖేడ్ జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం
కల్హేర్ మండల పరిధిలోని 1.ఖానాపూర్ 2.జామ్ల తండాలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు?గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేరుతో మోసం చేసింది అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల దౌర్భాగ్య చేతకాని మాజీ ఎమ్మెల్యే వారి సొంత గ్రామంలోనే ఎంతో మంది నీరు పేదలు ఉన్న వారికి ఒక్క ఇల్లును కూడా ఇవ్వలేదు ఏ రోజు కూడా వారిని ఆదుకున్న పాపాన పోలేదు కానీ నేను మాత్రం ఈ గ్రామానికి అధిక మొత్తం లో ఇండ్లను ఇచ్చి పేద ప్రజలకు న్యాయం చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గనీకీ







3500 ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 మంజుల అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు అందులో చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు.
? మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు, ? ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గారు కోరారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల ఎంపీడీవో, నరసింహ రెడ్డి సి డి సి.మాజీ చైర్మన్,మల్లేశం మాజీ ఎంపీపీ, మల్లొడ్డి తుకారాం,రమేష్, శ్రీనివాస్ రెడ్డి, జిత్తు రెడ్డి,బండారి సాయిలు,దేవిదాస్,మాల్ శెట్టి,కేశి గోండ,కృష్ణ, విఠల్ నాయక్, మారుతి నాయక్,బలరామ్, మెగావత్ కవిత,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పరిస్థితి ఇంతేనా






**మంత్రాలయం జూన్13(రిపబ్లిక్ న్యూస్ ):–** కోసిగి మండల పరిధి భత్ర బొమ్మలాపురం నుండి తుమ్మిగనూరు గ్రామం వరకు ప్రధాన రోడ్డు పరిస్థితి గత కొన్ని సంవత్సరాల నుండి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి సాతనూరు గ్రామం వద్ద ఉన్న వంకలో ప్రధాన రోడ్డు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. ఆర్టీసీ బస్సు, స్కూల్ బస్సు, ఇతర వాహనాలు రాకపోకులకు పూర్తిగా ఇబ్బందికరంగా మారింది. గత 25 సంవత్సరాల కిందట వేసిన రోడ్డు ఇది. అప్పటినుండి మరమ్మతులు చేయిస్తూ వస్తున్నారు కానీ కొత్త రోడ్డు వేయలేదు. అదేవిధంగా సాతనూరు, అగసనూరు గ్రామాలలో ప్రధాన రోడ్డు మురికి కాలువలుగా మారింది. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు గ్రామంలో డ్రైనేజీలు ఏర్పాటు చేసి ప్రధాన రోడ్డు కి సిసి రోడ్లుగా వేయాల్సిందిగా ప్రయాణికులు కోరుతున్నారు. అదేవిధంగా తక్షణమే ఆర్ఎంబి రోడ్డు వేసి ప్రమాదాల నుండి ప్రయాణికులను కాపాడాలని కొంతమంది యువకుల ఆవేదన వ్యక్తం చేశారు.

కౌతాళం మండలం బుధవారం రాత్రి వర్షం కురవడంతో రౌడూర్ గ్రామం లో విపరీతంగా వాన నీరు ఇల్లులోకి మరియు ప్రధాన రహదారి వీధుల రహదారులు గుండా వర్షం నీరు వచ్చాయి.ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు మమ్మల్ని ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు నీళ్లలోకి వచ్చినావు కాబట్టి చిన్నపిల్లల






నుంచి పెద్దవాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు అధికారులు మాకు పరిష్కారం చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేసుకుంటున్నారు.

# మహానంది లో తప్పిన ప్రమాదం





**మహానంది, జూన్ 12, (రిపబ్లిక్ న్యూస్):** విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. మహానందిలోని విద్యుత్ సబ్స్టేషన్ సమీపంలో గాజులపల్లె ...మహానంది రహదారిలోని టోల్గేట్ వద్ద 33 కెవి, 11 కెవి విద్యుత్ లైన్ తోపాటు సాధారణ విద్యుత్తు లైను అనుసంధానంతో ఒకే వరుసలో ఉన్నాయి. దీంతోపాటు అటవీ శాఖ ప్రాంతం అనుసంధానమై ఉండడంతో పెద్ద పెద్ద వృక్షాలు గత నాలుగు రోజుల నుంచి వీస్తున్న పెనుగాలు, వర్షాల వల్ల విద్యుత్తు లైన్ లపై పడే అవకాశం ఉందని ముందే గుర్తించి వాటిని తొలగించే కార్యక్రమం గురువారం చేపట్టారు. విద్యుత్ శాఖ సిబ్బంది చర్యలు చేపడుతుండగానే కొన్ని వృక్షాలు విద్యుత్ తీగలపై పడడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ఆ సమయంలో విద్యుత్ లేకపోవడం తో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. విద్యుత్ లైన్ కింద కొన్ని తాత్కాలిక షాపులు మరియు రోడ్డుకు మరోవైపు నివాస గృహాలు వెలసి ఉన్నాయి. విద్యుత్ శాఖ ప్రమాదాన్ని గుర్తించి అప్రమత్తంగా వ్యవహరిస్తూ తొలగించక పోయి ఉంటే ఆ వృక్షాలు విద్యుత్ తీగలు, స్తంభాలపై పడి ఉంటే తీవ్ర నష్టం జరిగి ఉండేదని విద్యుత్ శాఖ ఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు తమ పంట పొలాల వైపు పోయినప్పుడు విద్యుత్ స్తంభాలు నేల వాలిన, విద్యుత్తు తీగలు తెగిపడి ఉన్న వెంటనే తమకు లేదా తమ సిబ్బందికి తెలియజేస్తే వాటిని పునరుద్ధరిస్తామని ఏ ఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా శక్తి యాప్ పై అవగాహన...

### శక్తి వాట్సాప్ నెంబర్ “79934 85111







**నంద్యాల క్రైం, జూన్ 12, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ ఆదేశాలతో గురువారం జిల్లాలోని కళాశాలలు, ప్రధాన జన సంచార ప్రదేశాలలో శక్తి యాప్ పై శక్తి టీం బృందాలు అవగాహన కల్పిస్తున్నారు. కళాశాలలో విద్యార్థులకు,రద్దీ ప్రదేశాలలో, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, షాపింగ్ కాంప్లెక్స్ ,ముఖ్యమైన ప్రదేశాలలో ముమ్మరంగా పర్యటిస్తూ మహిళలు, బాలికలకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు. మహిళల భద్రత, రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఆవశ్యకత, దాని ద్వారా అందించే సేవలు, నిక్షిప్తం చెయ్యబడిన సమాచారం, రిజిస్ట్రేషన్ చేసుకొనే విధానం తదితర విషయాల గురించి విస్తృతస్థాయిలో అవగాహన చేపట్టారు. శక్తి వాట్సాప్ నెంబర్ 79934 85111 గురించి అవగాహన తెలియజేశారు. ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నెంబరుకు వీడియో కాల్ (లేదా) నార్మల్ కాల్ (లేదా) మేసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళతాయని, వెంటనే శక్తి బృందాలు స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం జరుగుతుందని అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ వాట్సాప్ నంబర్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

# పల్లె ( ప్ర ) 'గతి'ంచి

## యదేచ్ఛగా భూములు కాజేసి

**అనంతపురం, ప్రతినిధి జూన్ 12 ( రిపబ్లిక్ న్యూస్ ) :** రూరల్ మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో 1976 సంవత్సరంలో ల్యాండ్ సీలింగ్ కింద ప్రభుత్వం ఎస్సీలకు బీసీలకు భూములు ఇచ్చింది. అయితే 1976 నుంచి 2017 వరకు దాదాపు 41 సంవత్సరాలు సాగులో ఉన్నట్లు ఎస్సీ బీసీ కుటుంబాలు తెలియజేశారు. వివరాలు మేరకు ఆలమూరు గ్రామంలోని 314 సర్వే నెంబర్ లో 20 ఎకరాలు, 354 సర్వేనెంబర్ లో 18 ఎకరాలు 18 సెంట్ల ఎకరాల భూములను ఆన్లైన్ లో లేకుండా తొలగించేసి తమ భూములను రెవిన్యూ రికార్డుల్లో పల్లె రఘునాథ్ రెడ్డి పేరు మీద నమోదు చేసుకున్నట్లు బాధిత కుటుంబాలు ఆరోపించారు. గురువారం అనంతపురం ప్రెస్ క్లబ్ లో బాధితులు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడారు. 1976 నుంచి సాగులో ఉన్న తమ భూములను పల్లె రఘునాథరెడ్డి అనుచరులు దౌర్జన్యంగా ఆన్లైన్ లో తమ పేర్లు తొలగించి వారి పేరు మీద ఆన్లైన్ లో చేసుకొని తమ భూములను లాక్కుని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ బెదిరింపులకు భయపడి మనస్థాపానికి గురై దళిత నాగన్న మరణించారన్నారు. పల్లె రఘునాథ్ రెడ్డికి భయపడి ఊర్ల%బ%వదలాల్సిన పరిస్థితి




ఏర్పడిందన్నారు.సంవత్సరాలు తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగితే తప్ప అధికారులు స్పందించలేదన్నారు. అనంతరం 2023 సంవత్సరంలో ఈ భూమి మీకే చెందుతుందని ఆర్డీవో తెలియజేశారన్నారు. అయితే పల్లె రఘునాథరెడ్డి మాపై దౌర్జన్యాలు దాడులకు పాల్పడి మాపై అక్రమ కేసులు బనాయించి భూములు లాక్కున్నాడని ఎస్సీ బీసీ బాధిత కుటుంబాలు ఆరోపించారు.పల్లె రఘునాథ్ రెడ్డి చెప్పినట్టుగా రెవెన్యూ అధికారులు రికార్డులను తారుమారు చేసి తమ భూములను రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు పుష్పలత , నారాయణస్వామి , సుబ్బారాయుడు ,రామకృష్ణ , నాగేంద్ర , పెద్దన్న ఆరోపణలు చేస్తున్నారు.చట్ట ప్రకారం. దళితుల భూముల జోలికి వెళ్లకూడదు. ఇప్పటికైన రెవెన్యూ అధికారులు స్పందించి పల్లె లాక్కున్న ల్యాండ్ సీలింగ్ భూములను తమకు ఇప్పించాలని కోరారు.

# ఆరోగ్యం కోసం యోగాను అలవరచుకోవాలి

### డి యం హెచ్ ఓ డా ఈ బి దేవి






**అనంతపురం ప్రతినిధి జూన్ 12 ( రిపబ్లిక్ న్యూస్ ) :** అనంతపురం 14 వ బెటాలియన్ ప్రాంగణం జంతులూరు లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతు అందరూ యోగాంధ్ర కార్యక్రమము లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమని , సమాజం లో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశం తో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి నిత్య జీవితం లో యోగ ఒక భాగం చేయాలని ,ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని అములు చేయుచున్నావని , ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు అందరూ యోగాను సాధన చేయాలని యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ,జిల్లా లో యోగ కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ వి .ఐ ఏ ఎస్ , 14 వ బెటాలియన్ కమాండెంటు ప్రభుకుమార్ ,కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 14 వ బెటాలియన్ కమాండెంట్ ప్రభుకుమార్ , డి యం హెచ్ ఓ .డా .ఈబి దేవి , అడిషనల్ కమెండెంట్ కేశవరెడ్డి ,డి యస్ పి లు ,ప్రసాదరెడ్డి , వెంకటశివారెడ్డి ,మహబూబ్ బాషా ,ఇన్స్పెక్టర్ నాగేంద్ర బెటాలియన్ వైద్య అధికారి డా ఆదిశేషు ,ఆయూష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్ , యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ ,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , పతంజలి రవికుమార్ ,గోవిందరెడ్డి,శర్మ బెటాలియన్ సిబ్బంది పాల్గొని యోగాసనాలు వేశారు.

## నారయణ ఖేడ్ స్కూల్ బస్సులు ఫిట్నెస్ పరీక్షలు చేయించుకోవాలి

### : ఎం.వి.ఐ. వెంకటయ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్** స్కూల్ బస్సులు ఫిట్నెస్ పరీక్షలు చేయించుకోవాలని జహీరాబాద్ ఎం.వి.ఐ.వెంకటయ్య అన్నారు. గురువారం ఆయన నారయణ ఖేడ్ పరిధిలోని స్కూల్ బస్సులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేశారు. రోడ్డు నిబంధనలు పాటించని బస్సులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు 80 శాతం స్కూల్ బస్సులకు సామర్థ్య పరీక్షలు పూర్తి చేసుకున్నట్లు చెప్పారు

# అహ్మదాబాద్ విమాన దుర్ఘటన

### ఎపి ప్రభుత్వ విజయోత్సవ సభ నేటికి వాయిదా

అమరావతి,అహ్మదాబాద్ విమాన ప్రమాదం నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ సభను శుక్రవారానికి వాయిదా వేసింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా సభను వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాం÷-రతిని వ్యక్తం చేశారు. విమాన ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడంపై విచారం వ్యక్తం చేశారు. ఘోర దుర్ఘటన నేపథ్యంలో ప్రభుత్వం గురువారం సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కాగా.. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బంది కలిసి మొత్తం 242 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ప్రస్తుతం ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇక ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రుపానీ కూడా మరణించారు.


## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**ఆందోల్ జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం వట్ పల్లి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కలెక్టర్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం మోడల్ స్కూల్ ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఆర్డీవో, మండల కాంగ్రెస్ నేతలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ కచుర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య

### -జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్** 2025-26 సంవత్సరంలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను ఉచిత విద్య అందిస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. మండల విద్యాధికారుల ద్వారా అన్ని పాఠశాలకు ఉత్తర్వుల కాపీని పంపిస్తానని పేర్కొన్నారు. ఉత్తర్వులు అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కందిపప్పు సేకరణ గడువు 15 రోజులు పొడిగింపు

అమరావతి,:రాష్ట్ర రైతులకు కేంద్రం తీపి కబురు చెప్పింది. కందిపప్పు సేకరణ గడువును పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్లో వెల్లడించారు. కందిపప్పు సేకరణను మరో 15 రోజులకు పొడిగింపుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుపుతూ.. ఈ నిర్ణయంలో త్వరితగతిన సహకరించి రైతులకు ఎంతో ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నందుకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్కు కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# కూటమి ప్రభుత్వం సుపరిపాలన వైపు అడుగులు.

-గత ప్రభుత్వ అరాచక పాలనతో రాష్ట్రం అధోగతి.
-సూపర్ సిక్స్ పథకాలు అమలే లక్ష్యంగా ముందుకు.
-ఏడాది పాలన లో మైనారిటీలకు మహర్దశ.
-కర్నూల్లో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటుకు చర్యలు.
-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్.



**రిపబ్లిక్ న్యూస్:-అమరావతి జూన్ 12:** ఐదేళ్ల గత ప్రభుత్వ అరాచక పాలనలో రాష్ట్ర%శీ% అధోగతిపాలైందని, అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం నేతృత్వంలో సుపరిపాలనవైపు వేగంగా ముందుకు వెళ్లడం జరుగుతున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టి ఒక ఏడాది పూర్తి అయిన సందర్భంగా న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు,పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు మంత్రి ఫరూక్ ను కలిసి పుష్ప గుచ్ఛాలతో అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలుచేసి క్షేత్రస్థాయిలో అర్హులైన పేదలందరికీ అందేలా చేయడమే లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమానికి రూ.5434 కోట్ల భారీ బడ్జెట్ కేటాయింపుతో మైనారిటీలకు మహర్దశ వైపు అడుగులు పడ్డాయని అన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయడం జరుగుతుందని అన్నారు. 2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ పథకాలన్నిటిని నిలిపివేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం నిలిపివేసిన పథకాలను తిరిగి పునరుద్ధరించి కార్యాచరణ బద్ధంగా శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజాన్లకు నిలిపివేయబడిన గౌరవ వేతనాలకు సంబంధించి రూ.45 కోట్లు చెల్లింపులుతో పాటు పాస్టర్లకు కూడా పెండింగ్ వేతనాలకు రూ. 29. 56 కోట్లు చెల్లించడం జరిగిందని అన్నారు. ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఏపీ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ల ద్వారా మైనారిటీలకు స్వయం ఉపాధి కోసం రూ. 342.52 కోట్లు( రూ. 169.50 కోట్లు ప్రభుత్వ నిధులు,రూ.173.20 కోట్లు బ్యాంకు రుణం) రాయితీ రుణాల కోసం లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ఇమాములను ప్రభుత్వ ఖాజీలుగా నియమించడం, గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన వక్ఫ్ బోర్డు ను పునర్మించామని అన్నారు. కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవడంలో భాగంగా అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించడం కూడా జరిగిందన్నారు. మృతి చెందిన న్యాయవాదుల కుటుంబాలకు రూ. 92 లక్షలు గ్రాంట్ ను పరిహారం రూపంలో చెల్లించడం జరిగిందన్నారు. జ్యుడీషియల్ ఆఫీసర్ల పదవీ విరమణ వయసు 60 నుంచి 61 సంవత్సరాలకు పెంచడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. న్యాయమిత్ర కింద జూనియర్ లాయర్లకు ఇచ్చే స్టైఫండ్ రూ 5000 నుండి రూ. 10000 కు పెంచామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, న్యాయశాఖ ప్రతిభా దేవి, వక్ఫ్ సర్వే కమిషనర్ షరీన్ బేగం, వక్ఫ్ సీఈఓ మహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ శేఖర్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ శుబ్లి, పలువురు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఈనెల 16వ తేదీ పదివేల మందితో యోగ నిర్వహణ

### సోమవారం ఉదయం 10:30 గంటలకు పిజిఆర్ఎస్
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, జూన్ 12, రిపబ్లిక్ న్యూస్:-** యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీ నంద్యాల పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పదివేల మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆర్డీఓ, డిఎంహెచ్ఓ, డిఎస్డిఓ, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ సోమవారం నాడు పెద్ద ఎత్తున జరిగే యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది నుండి మొదలుకొని జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ భాగస్వాములై యోగా అభ్యాసాలు అవలంబించాలన్నారు. యోగ నిర్వహణ నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10:30 గం.లకు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## గుజరాత్ ఘోర విమాన ప్రమాదం పై
# మారచూ గురుబాబు దిగ్భ్రాంతి



**నంద్యాల జూన్ 12( రిపబ్లిక్ న్యూస్) :** నంద్యాల జనసేన నాయకులు మారచూ గురుబాబు మాట్లాడుతూ గుజరాత్ అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం చాలా దురదృష్టకరం అని విచారం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ లోని మేఘాని నగర్ లోని బిజెమెడికల్ కాలేజీ మెస్ పై విమానం కూలడం తో విమానం లోని ప్రయాణికుల తో పాటు మెస్ లోని దాదాపు 20 మంది మెడికోలు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసింది పేర్కొన్నారుఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కుటుంబాలకు అండగా ఉండాలని, అదే విధంగా క్షతగాత్రులకి వెంటనే సరైన వైద్య సదుపాయం అందించాలని కోరుకుంటున్నానువారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆ బాధిత కుటుంబాలకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అన్నారు.ఐ

# జాగృతి వారపత్రికచే పోస్ట్‌మ్యాన్‌లకు ఘన సన్మానం



**నంద్యాల జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్):** మారుమూల ప్రాంతాలకు సైతం నిరంతరం తపాలా సేవలు అందిస్తూ సమాచార వారధులుగా నిలుస్తున్న పోస్ట్‌మ్యాన్‌లను నంద్యాలలోని జాగృతి వారపత్రిక తమ శాఖ తరపున ఘనంగా సత్కరించిందిలి.ఈ సన్మాన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, సేవా భారతి నంద్యాల కర్నూలు జిల్లాల సంఘటనా కార్యదర్శి నీలకంఠం ప్రధాన వక్తగా మాట్లాడుతూ, భారత సైన్యం తర్వాత, వాహన సదుపాయం లేని మారుమూల ప్రాంతాలకు కూడా వార్తలు, ఉత్తర ప్రత్యుత్తరాలతో పాటు ఎన్నో కీలక సేవలను భారతీయ తపాలా వ్యవస్థ అందిస్తోందని కొనియాడారు. జాగృతి వారపత్రికను ఇంటింటికీ చేరవేయడంలో డాక్ సేవకుల కృషి అభినందనీయమని ఆయన ప్రశంసించారు. దేశద్రోహ శక్తులు కనుమరుగై, సరిహద్దు రాష్ట్రాలు ప్రశాంతంగా ఉండటానికి ప్రతి భారతీయుడు జాతీయ భావాలతో నిండటమే కారణమని, ఈ విషయంలో జాగృతి పత్రిక చేస్తున్న కృషి ఎంతో గొప్పదని, భవిష్యత్తులో జాగృతిని ప్రతి గడపకు చేర్చాలని పిలుపునిచ్చారు. పోస్ట్‌మాస్టర్ ఖాసీం వలి మాట్లాడుతూ, తాను జాగృతి పత్రికను చదివానని, జాతీయ భావాలను, సంస్కృతి సంప్రదాయాలను అందులో చక్కగా తెలియజేస్తారని తెలిపారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సింధూర్' వంటి సమయాల్లో వాస్తవ విషయాలను సమాజంలోకి తీసుకువెళ్లడంలో ఈ పత్రిక కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. తమ సిబ్బంది ఈ పత్రిక పంపిణీలో పాలు పంచుకోవడం, దానికి గుర్తింపుగా జాగృతి కార్యకర్తలు తమ సిబ్బందిని సన్మానించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. జాగృతి నగర ప్రముఖ్ చింతపల్లి వాసు మాట్లాడుతూ, 1922లో ప్రారంభమైన జాగృతి గత 77 సంవత్సరాలుగా జాతీయ భావ జాగరణలో పునీతమైందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ఆది నారాయణ ( ఏపీఎం మెయిల్) , ఎస్వీఆర్కే రెడ్డి రిటైర్డ్ స్టాఫ్ , పోస్టుమాన్లు , శాఖ సిబ్బంది అలాగే నగరంలోని డాక్ సేవకులతో పాటు సంఘమిత్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిక్కా నరేంద్ర, కేశవ, కటకం నాగదీప్, జాగృతి జిల్లా ప్రముఖులు శ్రీనివాసులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# మోగిన బడిగంటలు

## ముగిసిన వేసవి సెలవులు -తెరుచుకున్న స్కూళ్లు



హైదరాబాద్,**జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
## యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ లక్ష్యాన్ని పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, జూన్ 12, రిపబ్లిక్ న్యూస్ :-** ఈ నెల 13వ తేదీన బెలుం గుహల్లో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిబ్బంది అందరూ సమష్టి కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబధిత అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈ నెల 13వ తేదీ శుక్రవారం బెలుంగుహల్లో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై యోగాసనాలలో పాల్గొని విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని నంద్యాల ఆర్డీఓ, జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 5 వేల స్థలాలలో యోగ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రదేశాలు నమోదు చేయడం జరిగిందన్నారు. సంబంధిత ప్రదేశాల్లో ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏ విధంగా అయితే యోగ నిర్వహిస్తామో అదే విధంగా ఈ నెల 14వ తేదీన ఉ.7గం.ల నుండి ఉ.8.గం.ల వరకు డెమో నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందుకు సంబంధించిన సమాచారాన్ని యోగ మాస్టర్ ట్రైనర్స్ కు అందజేసి యోగ కార్యక్రమంలో పాల్గొనే వారి కోసం గ్రీన్ మ్యాట్స్ ఏర్పాటు చేయాలన్నారు. దేశ ప్రధాని దేశం మొత్తం మీద లక్ష ప్రదేశాల్లో యోగా చేయాలని సంకల్పించారని... అయితే మన రాష్ట్రంలోనే లక్ష ప్రదేశాల్లో యోగ కార్యక్రమాలు చేసినట్లయితే రికార్డు స్థాయిలో నిర్వహించగలిగిన వారమవుతామని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రదేశాల్లో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాల ఫోటోలను తీసి అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు తప్పనిసరిగా హాజరు కావాలని, మండల స్పెషల్ ఆఫీసర్లు ఏదో ఒక గ్రామం, మండలం, నియోజకవర్గ హెడ్ క్వాటర్స్ లో తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జిల్లాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించేలా డిఎంహెచ్ఓ, మున్సిపల్ కమీషనర్, డిఎస్డిఓ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ కు సంబంధించి 8 లక్షల రిజిస్ట్రేషన్ లక్ష్యానికి గాను ఇప్పటివరకు 7.54 లక్షల రిజిస్ట్రేషన్ పూర్తయిందని పెండింగ్లో ఉన్న 46వేల రిజిస్ట్రేషన్ ప్రక్రియను గురువారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని డిఎల్డిఓలు, మున్సిపల్ కమీషనర్లు కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఈ నెల 14, 21వ తేదీలలో జరిగే కార్యక్రమం గురించి స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించి ఆహ్వానించాలన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలు ప్రారంభం అయిన నేపథ్యంలో విద్యార్థిని, విద్యార్థులందరినీ యోగాంధ్ర యాప్ లో నమోదు చేసి వారికి శిక్షణ ఇచ్చి 14వ తేదీన యోగా కార్యాలయంలో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో కూడా యోగంధ్ర కార్యక్రమం నిర్వహించేలా చూడాలన్నారు. అదే విధంగా మండల, జిల్లా స్థాయిలో జరిగే అన్ని కార్యక్రమాల్లో అందరినీ ఉత్తేజ పరచి ఉత్సాహంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## తెలుగు, ఆంగ్ల, హిందీలో యోగపై పాట రూపొందించిన వారికి నగదు బహుమతి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి, జూన్ 12, రిపబ్లిక్ న్యూస్:-** యోగా సంగీత విభావరికి సంబంధించి తెలుగు, హిందీ, ఆంగ్లంలో పాటను రూపొందించిన వారికి లక్ష రూపాయలు నగదు బహుమతిని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వెల్లడించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో యోగ నిర్వహణపై ఆసక్తి ఉన్న వ్యక్తులు పాటను రూపొందిస్తే ఉత్తమ పాట రచయితకు లక్ష రూపాయల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం అందజేస్తుందని కలెక్టర్ తెలిపారు.

యోగ క్రియలపై శ్రద్ధ,ఆసక్తి ఉన్న వ్యక్తులు తెలుగు, హిందీ, ఆంగ్లంలలో పాటను రూపొందించాలన్నారు. జిల్లాలో స్థాయిలో ఎంపికైన పాటలను రాష్ట్రానికి పంపడం జరుగుతోందన్నారు. అందులో మొదటి స్థానం సాధించిన వారికి లక్ష రూపాయల మేరకు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని జిల్లాలో ఉన్న వారు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com

# జగ్గయ్యపేట బాలుర ఉన్నత పాఠశాలలో విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యా కిట్ పంపిణీ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగ్స్ ను స్వయంగా అందించి వారికి ఉత్తమ భవిష్యత్తు కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి, వారు విద్యలో మరిన్ని వనరులు అవసరమా అనే అంశంపై ఆరా తీశారు. వారి అవసరాలపై తక్షణమే స్పందిస్తూ, ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని వసతులు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. "మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మార్గదర్శనంలో ఆంధ్రప్రదేశ్‌ను నిరక్షరాస్యత లేని రాష్ట్రంగా మార్చాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది," అని ఆయన తెలిపారు. అంతేకాక, ప్రతి పాఠశాల అవసరాలను గుర్తించి, మరింత మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ప్రభుత్వం ప్రజల సూచనలకు సిద్ధంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందని, విద్యార్థుల ముఖాల్లో వెలుగులు కనిపించడమే ఈ కార్యక్రమ విజయాన్ని సూచిస్తున్నదని అన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు



## VR స్కూల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను.

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలోని చిల్లకల్లు రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన VR ( వెంకటరమణ) స్కూల్ ను మాజీ మంత్రివర్యులు KDCC బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం గారు, మాజీ ప్రభుత్వ విప్, శాసన సభ్యులు, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ షేక్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.




## మేరీ మాత మందిర ప్రతిష్ఠ మహోత్సవంలో ఉదయభాను.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం రామిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్ట చేసిన పరిశుద్ధ లుర్ధూ మేరీ మాత దేవాలయం ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.

## ఆత్మీయ అభినందన సభలో పాల్గొన్న శ్రీ రాం రాజగోపాల్



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలో కోదాడ రోడ్డులో గల మునేరు సబ్ డివిజన్ ప్రాంగణంలో పాలేరు ప్రాజెక్టు కాచవరం కెనాల్ చైర్మన్గా నియమితులైన కానూరి కిషోర్, వైస్ చైర్మన్ పూర్ణయ్య ఆత్మీయ అభినందన, సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొని వారిని శాలువాతో సత్కరించి అభినందించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కొల్లి మార్షల్ స్టాలిన్.

## ముక్కపాటి పట్టాభి రామారావు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సౌమ్య పరామర్శ.



**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
వీరులపాడు మండలం పొన్నవరం గ్రామం నందు గురువారం తెదేపా సీనియర్ నేత ముక్కపాటి పట్టాభి రామారావు పార్థివదేహాన్ని కూటమినేతలతో కలిసి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ద్రిగ్భాంతి వ్యక్తం చేసిన సామినేని ఉదయభాను.

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**




గుజరాత్ రాష్ట్రం, అహ్మదాబాద్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుండి గురువారం లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కూలిన ప్రమాద ఘటన ద్రిగ్భాంతికి గురిచేసిందని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఒక ప్రకటనలో తెలిపారు, ప్రమాదం పై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విమానంలో మొత్తం 242 మంది మృతి చెందటంతో పాటు విమానం కూలిన మెడికల్ కళాశాల విద్యార్థులు కూడా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇటువంటి సమయంలో మృతుల కుటుంబాలకి అందరూ అండగా నిలవాలని కోరారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
గత ఏడాది వచ్చిన భారీ వర్షాలకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో పోలంపల్లి ప్రాజెక్టు వద్ద, మున్నేరు తువ్వకాలవకు పడిన గండ్లు, మైసమ్మ గండి సమస్యను మంత్రి నిమ్మల రామానాయుడు కి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ వివరించి పరిష్కారం చూపాలి కోరారు. ఖరీఫ్ సమీపిస్తున్న నేపథ్యంలో రైతుల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఈరోజు గురువారం నాడు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని విజయవాడలో వారి కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కలిసి సమస్యను క్షుణ్ణంగా వివరించి వెంటనే పరిష్కరించాలని కోరగా ఈ మేరకు ఆయన స్పందిస్తూ మొత్తంగా 3 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో పోలంపల్లి ప్రాజెక్టు వద్ద, మున్నేరు తువ్వకాలవ కు పడిన గండ్లు, మైసమ్మ గండి వీటికి తక్షణ మరమ్మత్తులు చేసే విధంగా ప్రత్యేకంగా టెండర్లను పిలుస్తామని త్వరలోనే పనులు కూడా చేపడతామని మంత్రి ఎమ్మెల్యే కి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఏచూరి రాము తదితరులు పాల్గొన్నారు.ဝ

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి కి భద్రత కల్పించటంలో పోలీసుల వైఫల్యం.



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**పొదిలి లో పొగాకు రైతులును కలవడానికి వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పై దాడికి పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి. మాజీ ముఖ్యమంత్రి కి పటిష్ట భద్రత కల్పించటం లో ప్రభుత్వ నిర్లక్ష వైకరి. జగన్మోహనరెడ్డికి పటిష్టమైన భద్రత కల్పించాలి. అనిడాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ %మీాజ%. మంగళగిరి డీజీపీ కార్యాలయం లో డీజీపీ ని కలిసి వినతి పత్రం అందించిన %మీాజ% మొండితోక అరుణ్ పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## పలు శుభకార్యాలకు హాజరైన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలం షేర్ మొహమ్మద్ పేట గ్రామం మోడల్ కాలనీకి చెందిన అన్నెపాగ దుర్గారావు కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొని చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. జగ్గయ్యపేట మండలం, పోచంపల్లి గ్రామానికి చెందిన గోళ్ళ నాగరాజు కుమార్తెల ఓణీలు వేడుక మహోత్సవంలో పాల్గొని చిన్నారులకు అక్షింతలు వేసి దీవించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వారి సోదరులకు శ్రీరాం సాయి ప్రసాద్.ဝ

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య.





**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)** వీరులపాడు మండలం అల్లూరు గ్రామం నందు గురువారం నాడు షేక్ మీరసా కుమార్తె వివాహ వేడుకకు కూటమి నేతలతో కలిసి హాజరైన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యనాల సురేష్ కుటుంబానికి సానుభూతి తెలిపిన ఉదయభాను





**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)** పెనుగంచిప్రోలు మండలం, అనిగండ్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ యానాల సురేష్ మరణించారన్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి భౌతికగాయాన్ని సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.

## అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)**



అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురికావడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గురువారం తెలియజేస్తూ ఇటువంటి సంఘటన జరగడం చాలా విషాదకరమని ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులు అర్పిస్తూ.. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు. గాయపడ్డ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని.. వారి కుటుంబాలకు మనోధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలన విజయోత్సవ ర్యాలీలో చేసిన పనులు వివ రిస్తున్న

# ఎమ్మెల్యే సౌమ్య మరియు జనసేన సమన్వయకర్త రమాదేవి





**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సంధర్భంగా నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం జుజ్జురు గ్రామంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ప్రభుత్వ విప్, శాసనసభ సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్యతో కలిసి పాల్గొన్న నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి. ఈ సంధర్భంగా రమాదేవి మాట్లడుతూ గత ఏడాది ఇదే రోజున ఎన్డీయే కూటమి ప్రభుత్వం సాధించిన విజయాన్ని నేటికి సంవత్సరం కాలం పూర్తి చేసుకొని నేడు జుజ్జురులో కూటమి నేతలు సగర్వంగా విజయోత్సవ సంబరాలు చేసుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈ విజయం వెనుక ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శక్తీ,యుక్తులతో ఏర్పడిన ఎన్డీయే కూటమి 2047 వరకు జోరుతో కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకి చేరేలా ప్రజల అశీసులు ముగ్గురి నాయకులకు ఉండేలా పదికాలాల పాటు చల్లగా ఉండాలని కోరారు. కొత్త విద్యా సంవత్సరం వేళ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నారని తెలిపారు. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ప్రతి తల్లికీ లబ్ధి పొందుతున్నారని దాదాపు 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 8745 కోట్లు జమ చేయనున్నట్లు తెలియజేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్లో స్పౌజ్ కేటగిరీ కింద 71,380 మందికి కొత్తగా మంజూరైన పెన్షన్ లను నియోజకవర్గంలోని లబ్దిదారులకు స్వయంగా అందించిన ఎన్డీయే కూటమి వర్ధిల్లాలని అన్నారు. ఈ విజయోత్సవ ర్యాలీలో జనసేన పార్టీ వీరులపాడు మండల అధ్యక్షులు బేతపూడి జయరాజు,జుజ్జురు జనసేన నాయకులు వరకుమార్, సీనియర్ నాయకులు బొమ్మిశెట్టి భాస్కరావు,దేవిరెడ్డి శ్రీనివాస్,సురేష్,కోటి,అరవింద్,కొట్టె బద్రి,షేక్ రహీంమతుల్లా, కంభంపాటి తిరుమలరావు, జుజ్జురు జనసైనికులు, వీరులపాడు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా వైద్యో నారాయణో హరి..

**- ఔషధాన్ని మించిన ఔన్నత్యం యోగాసనాలది**

**- డాక్టర్స్ థీమ్‌తో విజయవంతంగా 23వ రోజు యోగాంధ్ర కార్యక్రమం**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**






**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)** ప్రాణాలను నిలబెట్టే వైద్యుణ్ని భగవంతుడితో పోలుస్తూ వైద్యో నారాయణో హరి అంటారని. అయితే అనారోగ్యాన్ని దూరం చేసేందుకు వైద్యులిచ్చే ఔషధాన్ని మించిన ఔన్నత్యం యోగాసనాలదని. యోగాచరణ ద్వారా రోగాలు దరిచేరకుండా చూసుకోవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగాంధ్ర 23వ రోజు కార్యక్రమాల్లో భాగంగా డాక్టర్స్ థీమ్ యోగా జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, వైద్య ప్రముఖులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాసనాల అభ్యసనను చిన్నప్పటి నుంచి జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు రాకుండా ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆరోగ్యంగా ఉంటూ ఒత్తిడి లేని జీవితం పొందవచ్చన్నారు. మనిషి అనారోగ్యం బారిన పడకుండా యోగాసనాలు రక్షణ కవచంగా ఎలా ఉపయోగపడతాయో ఒకవేళ ఏదైనా సమస్య వస్తే వైద్యుల చికిత్సకు కొన్ని రకాల యోగాసనాలు, ధ్యానం తోడైతే తొందరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేయాలనే ఉద్దేశంతో థీమ్ యోగా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందని, ఈరోజు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బందితో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. స్వర్ణాంధ్ర దార్శనికత దిశగా చేసే ప్రయాణంలో సుసంపన్న, ఆరోగ్య ఆంధ్ర సాకారానికి ప్రతిఒక్కరూ రోజులో కొంత సమయాన్ని యోగాసనాలకు కేటాయించి, ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డా. ఉషారాణి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షులు డా. హనుమయ్య, ఫాగ్సీ ప్రతినిధి డా. త్రిపుర, రమేష్ హాస్పిటల్ వైద్యులు డా. పి.రమేష్, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, డా. జె.సుమన్, డా. రత్నప్రియదర్శిని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, వైద్యనిపుణులు డా. సింగరి ప్రభాకర్, డా. కోడె ప్రభాదేవి, ఆయుష్ ఆస్పిటల్ వైద్యులు డా. రమేష్, అనిల్ న్యూరో వైద్యులు డా. అనిల్, అమెరికాన్ ఆంకాలజీ వైద్యులు డా. సుబ్బారావు, హృదలాయ హాస్పిటల్స్ వైద్యులు డా. శివప్రసాద్, సిద్ధార్థ వైద్య కళాశాల ప్రతినిధులు, నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

## జాయింట్ కలెక్టర్ఎస్. ఇలక్కియ




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 12 (రిపబ్లిక్ న్యూస్)** బాల కార్మికులను రక్షించటం, సంరక్షించటం,బాలల హక్కుల పరిరక్షణ సమాజిక బాధ్యతగా తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం సందర్భంగా గురువారం కార్మిక శాఖ, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, సంయుక్త ఫౌండేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు ప్రాఫిట్ షూ కంపెనీ సంయుక్త సహకారంతో సమాజ సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ మరియు ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని బాల కార్మికులు లేని సమాజాన్ని అందరు కలిసి నిర్మించాలని అన్నారు. బాలల హక్కులు, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలనిఆపదలో ఉన్న బాలలను రక్షించడంలో ప్రతి ఒక్కరు స్పందించాలని తెలిపారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మా సంస్థలో బాల కార్మికులు లేరు అనే ప్రత్యేకమైన స్టిక్కర్లను జాయిన్ కలెక్టర్ ఆవిష్కరించడం జరిగింది.కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ %జ౧%.ఆశా రాణి మాట్లాడుతూ బడి బయట ఉన్న బాలలను గుర్తించటం,వీధి బాలలుగా, బాల కార్మికులుగా ఉన్న బాలలను రక్షించడంలో సమాజం కీలక పాత్ర పోషించాలని అన్నారు. కార్యక్రమాన్ని అధ్యక్షత వహించిన ఫోరం ఫర్ చైల్డ్ జిల్లా కోఆర్డినేటర్ అరవ రమేష్ మాట్లాడుతూ వీధి బాలలు లేని,బాల కార్మికులు లేని,బాల్యవివాహాలు లేని,బాలలపై హింస లేని సమాజాన్ని అందరి సహకారంతో నిర్మించవచ్చని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత, దీన్ని సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు.బాలలపై లైంగిక వేధింపులు శారీరక వేధింపులు ఉండకూడదని బాలలు అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త వహిస్తూ అత్యవసర సమయాలలో ఉచిత చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గాని పోలీస్ 100/112 కి తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ %+%. ధనలక్ష్మి కార్మిక శాఖ అధికారులు %ూూం% టి రాజేష్,డి రత్నకుమారి, పి.రామ్ కుమార్, జి విజయ సారథి డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ డిస్టిక్ చైన్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాజేశ్వరరావు,సోషల్ వర్కర్లు శారద, లత,బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రెటరీ కోటే.ప్రకాష్ కుమార్, నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ తంబి జోసెఫ్, అడ్మినిస్ట్రేషన్ ఫాదర్ మర్రెడ్డి, ప్రోగ్రాం మేనేజర్ జి శేఖర్ బాబు, కోఆర్డినేటర్ కె.ప్రియాంక,కృపా ఫౌండేషన్ చైర్మన్ రవీంద్ర,వివిధ స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్స్ కో- ఆర్డినేటర్ సిహెచ్ ప్రభాకర్, వాసవ్య మహిళా మండలి కోఆర్డినేటర్ జై హృదయ రాజు, సిబ్బంది బాలురు పాల్గొన్నారు.

# ఏడాది పాలన విజయోత్సవ సభలో కేక్ కట్ చేసిన కూటమి నాయకులు




**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్)జూన్ 12** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే షాజహాన్ బాషా చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచిపెట్టి గురువారం ఏడాది కూటమి పాలన ఘనంగా నిర్వహించారు.కూటమి ప్రభుత్వ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన సాగుతోందని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు స్పష్టం చేశారు.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం రాగానే ప్రజలకు సంక్షేమ పథకాలు,దీపం పథకంతో మహిళలకు మేలు,తల్లికి వందనంతో ప్రతి కుటుంబానికి మేలు,అతి త్వరలో మహిళలకు ఫ్రీ బస్సు,పెన్షన్ పెంపుతో వృద్ధులు,వికలాంగులకు భరోసా ఇలా ఏడాదిలో అన్ని వర్గాలకు మేలు చేసామన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు కృష్ణం రాజు,రాజేష్ స్వామి,మండల మాలమహానాడు అధ్యక్షులు కృష్ణప్ప,మూగవాడి శివారెడ్డి,చలపతి నాయుడు,జి.శివకుమార్ రెడ్డి, హొటల్ నారాయణ స్వామి, బిజెపి కృష్ణ మూర్తి,లోకేష్ రెడ్డి, రమణ ,ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ బాలాజీ, గోపాల కృష్ణ రమణ,రెడ్డెప్ప,సంఘమిత్రాలు, మహిళలు,ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మదనపల్లె వెలుగు స్వచ్ఛంద సేవ సంస్థ లో సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో టి. బి. ముక్త్ భారత్ అభియాన్ ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహణ.....




**మదనపల్లె (రిపబ్లిక్ న్యూస్) జూన్ 12** టి. బి. ముక్త్ భారత్ అభియాన్ ప్రత్యేక క్యాంపెయిన్ ను విజయవంతం చేద్దామని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు టి. బి. పర్యవేక్షకులు ప్రభాకర్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి వారి ఆదేశాల మేరకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ,టి. బి. పర్యవేక్షకులు ప్రభాకర్ లు మదనపల్లి రూరల్ పరిధిలోని అమ్మచెరువు మిట్ట లో ఉన్న వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మరియు కన్వీనర్ భాగ్యలక్ష్మి ల ఆధ్వర్యంలో టి. బి వ్యాధి పై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ (డి. హెచ్. ఈ.ఓ) మాట్లాడుచు టి. బి.ముక్త్ భారత్ అభియాన్ 100రోజుల కార్యక్రమం లో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగత్రాగు వారిని, మద్యం సేవించు వారిని, గతం లో టి. బి. జబ్బు వచ్చి భాగైన వారిని, హెచ్. ఐ. వి. పాజిటివ్ వారిని, బి. ఎమ్. ఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని, గర్భవతులను, షుగర్ ఉన్న వారిని, దీర్ఘాకాలిక జబ్బులు ఉన్న వారిని గుర్తించి వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించి, వారికి పాజిటివ్ వచ్చిన యెడల ఆరు నెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. చికిత్స సమయం లో రోగి ఖాతా లో రు 1000/-జమ చేయడం జరుగుతుంది అన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం కోసం ఈ పైకం వారికి ఇవ్వడం జరుగుతుంది అన్నారు.టి. బి. రోగులకు పౌష్టికాహారం అందించుటకు అనగా వారిని దత్తత తీసుకోవడానికి పోషన్ మిత్రలు ముందుకు రావాలాన్నారు. అనంతరం ప్లాకార్డ్స్ ప్రదర్శన చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, టి. బి. పర్యవేక్షకులు ప్రభాకర్ , సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మరియు కన్వీనర్ భాగ్యలక్ష్మి , వెలుగు సోసియల్ వర్కర్ గీత, విభిన్న ప్రతిభావంతుల పాఠశాల ప్రిన్సిపాల్ లీనా కుమారి, వెలుగు సిబ్బంది, టి. బి. యూనిట్ సిబ్బంది సుశీల, వనజ,ఆశ్రమ ఏ. ఎన్. ఎమ్.గీత, కోళ్ల బైలు ఏ. ఎన్. ఎమ్ జ్యోతి, ఎమ్. ఎల్. హెచ్. పి శ్రావణి, ఆశాకార్యకర్తలు నిస్సి గేసి, రెడ్డి కుమారి పాల్గొన్నారు.

## ఏడాది పరిపాలన ప్రజలలో మార్పు తెచ్చింది




**మదనపల్లె (రిపబ్లిక్ న్యూస్) జూన్ 12** కూటమి ప్రభుత్వం పరిపాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు మదనపల్లి పట్టణం ఎన్టీఆర్ సర్కిల్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కటింగ్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్న కూటమి నాయకులు....ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుమారుడు జునేద్ అక్బరి...టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని,వేడుకల్లో పాల్గొన్న కూటమి నాయకులు ఐక్యత చాటుకున్నారు. పార్టీలకు అతీతంగా కలిసి పని చేయాలన్న సంకల్పంతో ఈ వేడుకలను జరిపారు. నాయకులంతా ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న సందేశాన్ని ఇచ్చారు.

## జిల్లా స్థాయి యోగాంధ్ర పోటీలలో సీ టీ యం విద్యార్థి బేబీ హాసిని మొదటి స్థానం...



**మదనపల్లె (రిపబ్లిక్ న్యూస్) జూన్ 12** రాయచోటిలో జరిగిన అన్నమయ్య జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాల లోపు బాలికల విభాగం పెయింటింగ్ లో మదనపల్లె మండలం సీ టీ యం కు చెందిన బేబీ హాసిని జిల్లా మొదటి స్థానం సాధించిందని మదనపల్లె మండల అబివృద్ధి అధికారి తాజ్ మస్రూర్ తెలిపారు. బేబీ హాసిని మొదటగా యోగాంధ్ర కార్యక్రమం లో సీటీఎం పంచాయతీ నుండి మొదటిస్థానం సాధించింది తరువాత మండలం లోనూ మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినది. ఈ జిల్లా స్థాయి పోటీలలో కూడా మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలు కు ఎంపిక అయింది. బేబీ హాసిని త్వరలో విశాఖపట్నం లో జరిగే పోటీలలో జూన్ 20 న పాల్గొననుందని తెలిపారు. ఇందులో కూడా మొదటి స్థానం సాధించి ముఖ్యమంత్రి ద్వారా మెడల్, ప్రశంసా పత్రం అందుకోవాలని మండల అబివృద్ధి అధికారి తాజ్మస్రూర్ ఆశాభావం వ్యక్తం చేశారు. బేబీ హాసిని కి తర్ఫీదు ఇచ్చిన మండల యోగాంధ్ర ట్రైనర్ నరేష్ బాబు ను , పంచాయతీ కార్యదర్శి పవన్ ను ప్రత్యేకం గా అభినందించారు..

## అంగన్వాడీల్లో సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమాలు



**రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్)జూన్ 12** మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో మూడు సంవత్సరాల పిల్లలకు గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్ర్ వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. రెండేళ్లు పూర్తయిన చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించినట్లు తెలిపారు.

## చౌడేపల్లికి బదిలీ అయిన రామసముద్రం వ్యవసాయాధికారి



రామసముద్రం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 12 రామసముద్రం మండలంలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహించిన మోహన్ కుమార్ బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన చౌడేపల్లికి బదిలీపై వెళ్లనున్నట్లు తెలిపారు. ఇక్కడ వ్యవసాయ అధికారిగా అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న జాఫర్ రానున్నట్లు సమాచారం. రామసముద్రం మండల ప్రజలు, రైతులు ఇప్పుడు కొత్తగా వచ్చే అధికారికి బాగా సహాయ సహకారాలు అందించారని బదిలీపై వెళ్లిన మోహన్ కుమార్ కోరారు.

# రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ ను
# అడ్డుకున్న ప్రజాసంఘాల నాయకులు





**అనంతపురం ప్రతినిధి, జూన్ 12 ( రిపబ్లిక్ న్యూస్ ) :** ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లిలో 9వ తరగతి చదువుతున్న దళిత మైనర్ విద్యార్థి మీద 18 మంది మానవ మృగాలు హత్యాచారం చేసిన సంఘటన, అనంతపురంలోని రామకృష్ణ నగరంకు చెందిన ఇంటర్ చదువుతున్న ఎస్టి కులానికి చెందిన మహిళ విద్యార్థిని ప్రేమ పేరుతో వంచించి హత్యాచారం చేసి, హత్య చేసిన సంఘటనలు జిల్లా ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేశాయన్నారు. పోలీస్ స్పందించి వెంటనే చర్యలు తీసుకొని ఉంటే ఈ సంఘటనలు జరిగేవి కావని బాధితుల తల్లిదండ్రులు ప్రజా సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడం జరిగిందన్నారు. గురువారంఈ రెండు సంఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ అనంతపురానికి రావడం జరిగిందన్నారు. మహిళా కమిషన్ ను కలవడానికి గురువారం ఉదయం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో దళిత సంఘాలు,విద్యార్థి సంఘాలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ మెమోరాండం అందజేసి మహిళ కమిషన్ తో నాయకులు మాట్లాడారు. మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలు , హత్యలు , లైంగిక వేధింపులు వీటిని అరికట్టడంలో కూటమి ప్రభుత్వం , పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలం చెందిందన్నారు. జిల్లాలో మహిళా విద్యార్థుల మీద
అత్యాచారాలు, హత్య సంఘటనల జరిగిన వెంటనే
పోలీసులు స్పందించకపోవడం వల్లే ఈ సంఘటనలు జరిగాయన్నారు. బాధ్యులైన పోలీసుల మీద చర్యలు తీసుకొని, రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ని సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ సంఘటనలకు కారకులైన ముద్దాయిలను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి ముప్పై రోజుల్లో శిక్షలను ఖరారు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.
అనంతరం మహిళా కమిషనర్ చైర్మన్ ప్రభుత్వం వెంటనే స్పందించిందని మీరు కండువాలు వేసుకొని వచ్చి మాకు చెప్పవలసిన అవసరం లేదని మీరు మాకు వినతి పత్రాలు ఇచ్చిన ఇవ్వకపోయినా మా పని మేము చేస్తామని నాయకులతో అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు జరిగిన సంఘటన మీద ప్రభుత్వ వైఖరి వారి కుటుంబాలను ఏ విధంగా ఆదుకుంటున్నారు అనే విషయాల మీద మాట్లాడవలసిందిగా కోరితే వీటిని వ్యతిరేకిస్తూ పోలీసులు ద్వారా గెస్ట్ హౌస్ నుండి ప్రజా సంఘాల నాయకులను బయటికి గెంటివేయాలని ప్రయత్నిస్తే కారుకు అడ్డంగా నిలబడి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పోలీసులతో వాగ్వాదం జరిగిందన్నారు. డిఎస్పి , సీఐలు , ఎస్సైలు నాయకులను తోసుకుంటూ గెస్ట్ హౌస్ రోడ్డు మీదికి తీసుకొని రావడం జరిగిందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ వ్యవహరించిన తీరును ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు ప్రభుత్వం దళిత గిరిజన మహిళల అత్యాచార బాధితుల కుటుంబాలకు ఎటువంటి భరోసాను ఇవ్వకపోవడం కూటమి ప్రభుత్వం అగ్రకుల అహంకారానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అత్యాచారానికి హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకుంటూ వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలబడుతూ వారికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్, రాయలసీమ విద్యావంతులు వేదిక జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఎస్సీ ఎస్టీ కులాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సాకే హరి , మాదిగ హక్కుల





పోరాట సంఘం రాష్ట్ర కార్యదర్శి పసులూరు ఓబులేసు, పి డి ఎస్ యూ
జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, పట్టణ పేదల సంఘం నగర కార్యదర్శి వీరన్నరప్ప, ఐ ఎఫ్ టి యు నగర అధ్యక్షులు దావీద్, నగర కార్యదర్శి ఎర్రి స్వామి , ఉదయ్ తేజ శ్రీనివాసులు రాజు తదితరులు పాల్గొన్నారు .

## సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా ప్రావీణ్య బాధ్యతలు శుక్రవారం స్వీకరించనున్నారు. గతంలో హనుమకొండ కలెక్టర్ గా పని చేశారు

## నూతన మంత్రివర్యులు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలిసిన శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగల ప్రతినిధిగా మంత్రిపదవీ చేపట్టిన అడ్లూర్ లక్ష్మణ్ కుమార్ గారికి శుభాకాంక్షలు తెలిపిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు మంత్రివర్గంలో స్థానం లభించలేదు. ఈ విషయాన్ని అనేక సందర్భాల్లో లేవనెత్తి మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గారు డిమాండ్ చేశారు.దాని ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగ సామాజిక వర్గం నుండి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని మంత్రివర్గంలోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో నూతన మంత్రివర్యులు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగ గారు కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించడం జరిగింది.

## వట్టిపల్లి మండలము లో 150 పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలు చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండలంలో వివిధ గ్రామాలలో2025-26 సంవత్సరంలో 150 ప్రాథమిక పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. వట్పల్లి మండలం షాహిత్ నగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్నిరకాల బాధ్యతలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో బస్ పాస్ చార్జీల పెంపు వెంటనే ఉపసంహరించుకోవాలి
## ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి

**ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి టింకటి కుమార్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**
తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20%పెంపు వల్లన పేద ప్రజలపై పెను భారం పడుతుందని పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఎస్) ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి టింకటి కుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడు పై ప్రతి నెల 200 వందల నుంచి 300 రూపాయలు భారం మోపిందని, ఆర్టీసీ బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణిస్తారని వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని, పాలక ప్రభుత్వాలు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై చార్జీల భారం మోపుతున్నరని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్టీసీ పై ఆధారపడి రోజు జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థికభారం కలిగేలా ఈ చార్జీల పెంపు ఉందని, వెంటనే ఈ చార్జీల పెంపుపై ప్రభుత్వం టీజి ఆర్టీసీ సంస్థ పునరాలోచించి పెంచిన చార్జీలను తగ్గించాలని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని టింకటి కుమార్ డిమాండ్ చేశారు..

## విమాన ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం,వ్యక్తం చేసిన బి.ఆర్.ఎస్ నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నారాయణఖేడ్ జూన్ 12 రిపబ్లిక్ న్యూస్** గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల నారాయణఖేడ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.నివాసాల మీద విమానం కూలడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రయాణికులు, సామాన్యులు,వైద్య విద్యార్థులు మరణించడం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ, సంతాపాన్ని ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, మరణించిన కుటుంబాలను ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా వారి కుటుంబన్నీ ఆదుకోవాలని,వారి ఆప్తులను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.పవిత్రమైన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## విమాన ప్రమాదంపై తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దిగ్భ్రాంతి



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 12 రిపబ్లిక్ న్యూస్ అహ్మదాబాద్లో జరిగిన విమాన ప్రమాదంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గురువారం ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న వారంతా సురక్షితంగా బయటపడాలని మంత్రి ప్రార్థించారు. బాధితులను రక్షించేందుకు సహాయక చర్యలు విస్తృతం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి, గుజరాత్ ప్రభుత్వానికి మంత్రి విజ్ఞప్తి చేశారు.

# డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై అనుమానాలు

### ఉత్పత్తి..నాణ్యతలపై పలు సందేహాలు

అహ్మదాబాద్,**జూన్ 12 రిపబ్లిక్ న్యూస్**
గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి గురైంది. లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ-171 కుప్పకూలింది. ఇది బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం. టేకాఫ్ అయిన కొద్ది సమయంలోనే అదుపు తప్పింది. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలానికి చేరుకొని, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి పక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడు తోందంటూనే,.. విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్ 787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు. ఆయా సమస్యలు విమానాల వయసు పెరిగే కొద్ది ప్రమాదాల బారినపడే అవకాశాలుంటాయని



హెచ్చరించారు. విజిల్‌బ్లోయర్ వాదనలపై ఎఫ్ఏఏ సైతం దర్యాప్తు చేశారు. 787 నిర్మాణాన్ని ప్రభావితం చేసే ఏరోస్పేస్ -గ్రేడ్ -టైటానియం మిశ్రమం బదులుగా స్టాండర్డ్ -టైటానియం తదితన పదార్థాలను వినియోగిస్తున్నట్లు- ఎఫ్ఏఏ గుర్తించింది. 787 డ్రీమ్‌లైనర్ ఉత్పత్తిలో బోయింగ్ అనేక సమస్యలను ఎదుర్కొంది. ప్రధాన సమస్యల్లో ఒకటి దాని సరఫరా గొలుసు, ఉత్పత్తి పక్రియలో జాప్యం. అలాగే, బోయింగ్ విమానం ఈ మోడల్‌లోని భాగాలకు నాణ్యత నియంత్రణ లేదని తేలింది. దాంతో భద్రతా సమస్యలను లేవనెత్తింది. భద్రతా సమస్యల కారణంగా, విమానం భద్రత, నాణ్యతను ప్రశ్నించిన నియంత్రణ సంస్థల నుంచి బోయింగ్ దర్యాప్తులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ వివాదాలు బోయింగ్‌కు ఆర్థిక నష్టాలను తీసుకువచ్చాయి. అదే సమయంలో కంపెనీ ప్రతిష్టను సైతం ప్రభావితం చేశాయి. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ జెట్ చుట్టూ ఉన్న వివాదం విమానయాన పరిశ్రమలో నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి పక్రియల ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. బోయింగ్ ఈ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంది. కానీ, వివాదం కంపెనీ ప్రతిష్ట, ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసింది.